


# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

19వ వసంతంలోకి ...

సోమవారం 03-11-2025 పేజీలు: 15


విశాఖ లో భారీగా

## డ్రగ్స్ కలకలం..!!

➤ వైకాపా స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు అరెస్ట్..?

➤ డ్రగ్స్ కేసులో మరో ఇద్దరు అరెస్టు చేసిన పోలీసులు ➤ దురంతో ఎక్స్ ప్రెస్ లో డ్రగ్స్ బాగోతం బట్టబయలు చేసిన ఈగల్ టీమ్.. ➤ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్న ఈగల్ టీమ్ పోలీసులు



2వ పేజీలో

2వ పేజీలో



## రూ.5కోట్ల గంజాయి దగ్ధం!

● మారికవలస డంపింగ్ యార్డ్ లో 10.147 కేజీల గంజాయి,19 లీటర్ల హాష్ ఆయిల్,కేజీ ఒపిఎం ను ధ్వంసం ● రాష్ట్రంలో గంజాయి కట్టడికి కఠిన చర్యలు ● ఎక్కడెక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు ● విశాఖ సీపీ పనితీరు భేష్..డిజీపీ ● యుద్ధప్రాతిపదికన గంజాయి నియంత్రణకు చర్యలు

- రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా

## అక్కయ్యపాలెం లో విషాదం..!

➩ భార్యాభర్తల ఇద్దరు ఆత్మహత్య..!

➩ ఆత్మహత్య మిస్టరీ పై పోలీసులు దర్యాప్తు





2 లో

పీఎం పాలెం పోలీసులు

## పనితీరు భేష్..

3లో

## ఐపీఎస్ అధికారుల ఆతిధ్యం పై ఒప్పందం..!

● రాష్ట్రంలో మొట్టమొదటి సరిగా స్టార్ హెూటల్స్ తో ఎమ్ఓయూఎస్ లు

● డీజీపీ సమక్షంలో హెూటల్స్ యాజమాన్యం తో సమీక్ష చేపట్టిన సీపీ



2 లో




In Association with

MIMS HOSPITAL


Healthcare with ethics and Compassion

Maharajah's Institute of Medical Sciences

MULTI SPECIALITY OPD CLINICS







Scope of Services :

- Cardiology
- Neurosurgery
- Neurology
- Pulmonology
- General Surgery
- OP Consultation
- Laboratory Services : CT, MRI, X-Ray
- Paediatric Cardiology
- Nephrology
- Gastroenterology
- ENT
- Urology
- Orthopaedics
- Pharmacy Services



స్వర్గీయ అల్లూరి మూర్తిరాజు గారు

ఫౌండర్ ఛైర్మన్

మిమ్స్ మెడికల్ కళాశాల

జనరల్ హాస్పిటల్, నెల్లిమర్ల

For Appointment Contact : 08922-222365

Urban Health Centre, Beside Head Office : Opp. D.C.M.S. Office, Vizianagaram.

# 5 కోట్లు విలువైన గంజాయి దగ్ధం..!



(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

యుద్ధ ప్రాతిపదికన గంజాయి నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. ఏపీ హైకోర్టు ఉత్తర్వులు మేరకు విశాఖ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో పట్టుకున్న గంజాయిని ఆదివారం విశాఖలోని మారికవలస డంపింగ్ యార్డ్ లో దగ్ధం చేశారు. ఇందులో 10,147 కేజీల గంజాయి, 19,310 లీటర్ల లిక్విడ్ గంజాయి,కేజీ ఓపిఎం ఉంది.ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని చెప్పారు.గంజాయి నియంత్రణకు పోలీసులు చేస్తున్న కృషి అమోఘమని కొనియాడారు. చాలావరకు గంజాయి నియంత్రణ చేయడం జరిగిందన్నారు. గంజాయి వ్యాపారులను తాము టెర్రరిస్టులుగా భావిస్తున్నట్లు వెల్లడించారు. ఈ వ్యాపారుల ద్వారా ఎంతో మంది జీవితాలు నాశనం అవుతున్నాయని అన్నారు.విద్యార్థులు గంజాయి కి అలవాటు పడి తమ జీవితాలను చేజేతులారా నాశనం చేసుకుంటున్నారని తెలిపారు.గంజాయి నిర్మూలనకు పోలీసు శాఖతో పాటు మీడియా కూడా సహకరించాలని మీడియాలో గంజాయి వలన జరిగే అనర్ధాలు నష్టాలను పాజిటివ్గా వార్తలను రాసి ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. అలాగే సమాజంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ పిల్లలను గంజాయి జోలికి వెళ్లకుండా జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు. గంజాయి అక్రమ రవాణా చేసే వారిని అలాగే వాటిని ఉత్పత్తి చేసే వారిని అదేవిధంగా అమ్మకాలు చేసే వారిని సేవించే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు.వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ విశాఖ జిల్లా వ్యాప్తంగా 529 గంజాయి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు, రూ.4 కోట్ల లిక్విడ్ గంజాయి, రూ.5 కోట్ల 21 లక్షలు విలువ చేసే గంజాయి స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. గంజాయి కేసులలో అరెస్ట్ అయిన వారిలో సగం మంది విశాఖ వారే ఉన్నారని తెలిపారు. అందులో మిగతా సగం ఇతర జిల్లాల వారితో పాటు ఇతర రాష్ట్రాల వారు కూడా ఉన్నారని పేర్కొన్నారు. విశాఖలో గంజాయి నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కలెక్టర్ హరేంద్రప్రసాద్, ఈగల్ ఐజి ఆర్ కే రవికృష్ణ పలువురు అధికారులు పాల్గొన్నారు.




# ఐపీఎస్ అధికారులకు ఆతిధ్యం పై ఒప్పందం..!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

ఏపీ రాష్ట్రంలోనే మొట్టమెదటిసారిగా స్టార్ హోటల్స్ తో అవగాహన ఒప్పందాలు (ఎమ్ఓయూఎస్) చేసుకున్న విశాఖ పోలీసులు.పోలీసు కమిషనర్ శంఖబత్రబాగ్చి చొరవతో స్టార్ హోటల్స్ మధ్య ఐపీఎస్ అధికారుల ఆతిథ్య (హాస్పిటాలిటీ) ఏర్పాట్లకు సంబంధించిన అవగాహన ఒప్పందాలు (ఎమ్ఓయూఎస్) కుదుర్చుకున్నారు. 7వ వేతన సంఘం (7 వ పై కమిషన్ ) సిఫార్సుల ఆధారంగా, హోం మంత్రిత్వ శాఖ (ఎమ్ హెచ్ ఏ) ఐపీఎస్ అధికారులకు 09 నుండి 15 స్థాయిల మధ్య వేతన శ్రేణులను నిర్ణయించింది. ఈ వేతన శ్రేణి ప్రకారం, ప్రభుత్వం నిర్దేశించిన ప్రయాణ భత్యం (టీ ఏ) నిబంధనలకు అనుగుణంగా, ఐపీఎస్ అధికారుల ఆతిథ్య ఏర్పాట్లు విశాఖ నగరంలోని నియమించబడిన హోటల్స్ ద్వారా సమకూర్చే విధంగా ఒప్పందాలు జరిపారు.వేతన శ్రేణుల ఆధారంగా సేవలు..ఈ సేవలు మూడు వేతన శ్రేణి వర్గాల ఆధారంగా ఉంటాయి. అడిషనల్ ఎస్పీ నుండి ఎస్పీ వరకు: వేతన శ్రేణి 9 నుండి 11 వరకు అలాగే ఎస్ఎస్పి నుండి డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ వరకు: వేతన శ్రేణి 12 నుండి 13 ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు నుండి డైరెక్ ఆఫ్ జనరల్ వరకు వేతన శ్రేణి 14 మరియు అంతకంటే ఎక్కువ ఉన్నట్లు ఒప్పందం లో పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ డి.జి.పి హరీష్ కుమార్ గుప్తా,నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఇతర పోలీసు ఉన్నతాధికారులు, హోటళ్ళ ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమం విశాఖ సిటీ పోలీస్ మరియు హోటల్స్ మధ్య మొట్టమొదటిసారిగా అవగాహన ఒప్పందాల (ఎమ్ఓయూఎస్) సంతకానికి నాంది పలికారు. ఈ సహకారం ఆతిథ్య పరిశ్రమతో (హాస్పిటాలిటీ ఇండస్ట్రీ) సమన్వయంతో కూడిన ఒక ప్రత్యేకమైన మరియు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని హైలైట్ చేయనుంది.సంస్థాగత సంబంధాలను బలోపేతం చేయడమే దీని లక్ష్యంగా తెలిపారు.ఈ ఒప్పందం జరగడంతో డిజిపి హర్షం వ్యక్తం చేశారు.

# రౌడీ షీటర్లకు పెందుర్తి సీఐ కౌన్సిలింగ్..

**- సత్ప్రవర్తన తో ఉంటే రౌడీషీటర్ ను రద్దు చేస్తాం**

**- లేనిపక్షంలో పీడీ యాక్ట్ పెట్టి నగర బహిష్కరణ చేస్తాం**

**-పెందుర్తి సీఐ కెవి. సతీష్ కుమార్**

**పెందుర్తి, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు, పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పెందుర్తి పరిధిలోని ఉన్న రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా సీఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ,రౌడీషీటర్లు,రౌడీ గ్యాంగ్ లపై పోలీసు శాఖ ప్రతి ఒక్కరి కదలికలను జాగ్రత్తగా గమనిస్తున్నదని, ఎటువంటి అసాంఘిక, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన పక్షంలో తీవ్ర చట్టపరమైన చర్యలు తప్పవని, ఇప్పటికే కొంతమంది వ్యక్తులను గుర్తించి మంచి ప్రవర్తనతో ఉండేందుకు కోర్టు ముందు బైండోవర్ చేయించినట్లు తెలిపారు. అలాగే, తాము ప్రవర్తన మార్చుకుని సమాజంలో ఒరవడికి అనుగుణంగా జీవిస్తున్న వారిని గుర్తించి, వారి రౌడీ షీట్లు రద్దు చేయించే దిశగా పై అధికారులకు నివేదిక పంపుతున్నట్లు తెలియజేశారు.గత తప్పిదాలను పక్కనపెట్టి కుటుంబాలు, పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని మంచిమార్గంలో సాగాలని,చట్టాన్ని గౌరవించి సమాజానికి ఆదర్శప్రాయమైన పౌరులుగా మారాలని, పోలీసులు శత్రువులుగా కాక, ప్రజల భద్రత కోసం పనిచేసే మిత్రులుగా భావించాలని, అని హితవు పలికారు.



# అక్కయ్యపాలెం లో విషాదం..!

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

విశాఖలో దారుణం చోటుచేసుకుంది. ఒకేసారి భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకున్న ఘటన జరిగింది. భర్త ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోగా, భార్య చనిపోయి కింద పడి ఉంది.అప్పటికే ఆమె ఏడు నెలల గర్భవతి అని తెలుస్తుంది.విశాఖలోని అక్కయ్యపాలెం గాలి రాజు సూపర్ మార్కెట్ ఎదురుగా సంఘం ఆఫీస్ వద్ద ఆదివారం ఈ ఘటన చోటు చేసుకుంది.ఈ ఘటనలో భార్యాభర్తలు అనిత (25), వాసు (34) మృతి చెందినట్లు తెలుస్తుంది. అయితే వీరి మృతికి కారణాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న ఫోర్త్ టౌన్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వీరి మృతికి గల కారణాలను విచారిస్తున్నారు. కుటుంబ తగాదాల వలన వీరు ఆత్మహత్య చేసుకున్నారా ? లేక ఆర్థిక సమస్యల వలన వీరు ఆత్మహత్య చేసుకున్నారా ? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విశాఖ లో భారీగా

# డ్రగ్స్ కలకలం..!!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

డ్రగ్స్ కేసులో వైఎస్సార్‌సీపీ స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు కొండా రెడ్డి అరెస్టు అయ్యారు? ఈ కేసులో డ్రగ్స్ ను అక్రమ రవాణా చేస్తున్న చరణ్ అనే యువకుడిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. దురంతో ఎక్స్ ప్రెస్ ట్రైన్ లో చరణ్ అనే యువకుడు బెంగళూరు నుంచి విశాఖపట్నానికి వస్తుండగా ఈగల్ టీం, సిటీ టాస్క్ ఫోర్స్ కలిసి అతనిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అతని వద్ద నుండి 36 ఎల్ఎస్‌డీ స్ట్రిప్స్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. విచారణలో,ఈ స్ట్రిప్స్‌ను వైఎస్సార్ సీపీ స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడు కొండా రెడ్డి కోసం తీసుకువస్తున్నట్టు వెల్లడైంది!!అనంతరం కొండా రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రముఖ కాలేజ్ లో చదువుతున్న హర్ష వర్ధన్ తో వైసీపీ పార్టీ లో ఉన్న కొండా రెడ్డికి పరిచయం ఉన్నట్లు తెలుస్తోంది. ఆ పరిచయంతో మరో వ్యక్తి చరణ్ పరిచయం తో బెంగుళూరులో ఎల్టిఏ డ్రగ్స్ ఉన్నాయని చెప్పడంతో కొండారెడ్డి ఇద్దరు కి డబ్బులు ఇచ్చి బెంగుళూరు నుండి చరణ్ తెచ్చినట్లు తెలుస్తోంది. దీనితో పక్కా సమాచారం అందుకున్న ఈగల్ టీం దురంతో ఎక్స్ ప్రెస్ ట్రైన్ లో వస్తున్న వ్యక్తి నుండి డ్రగ్స్ స్వాధీనం చేసుకుని టాస్కోర్స్ పోలీసులకు అప్పగించారు. ఇంకా ఈ కేసులో ఎవరెవరు ఉన్నారన్న దానిపై పోలీసులు విచారణ కొనసాగుతుంది.నేడో రేపో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం..!

## వైసీపీ అధ్యక్షుడు

## కెకె రాజు అద్వర్యం కొవ్వొత్తుల ర్యాలీ..




**విశాఖ సిటీ, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో విజయ వెంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసిలాట ఘటనలో భక్తులు దుర్మరణం చెందడం పట్ల వారికి సానుభూతి వ్యక్తం చేస్తూ,వారి ఆత్మకు సంపూర్ణ శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ జీవీఎంసీ ఎదురుగా ఉన్న మహాత్మ గాంధీ గారి విగ్రహం వద్ద నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ సర్కిల్ వరకు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు కె.కె రాజు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి, నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు , తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కటామురి సతీష్ , రాష్ట్ర అనుబంధ విభాగ అధ్యక్షులు పేర్ల విజయ చంద్ర, ద్రోణం రాజు శ్రీ వాసవ,అనుబంధ విభాగ అధ్యక్షులు పీవీ సురేష్, పెడాడ రమణి కుమారి, రవీంద్ర భరత్, జీలకర్ర నాగేంద్ర, ప్రేమ్ కుమార్, బొండా ఉమామహేశ్వర రావు, సంక బత్తుల ప్రసాదు, బోని శివరామ కృష్ణ, వంకాయల మారుతి ప్రసాద్, కర్రి రామారెడ్డి , పార్టీ ముఖ్య నాయకులు పళ్ళ దుర్గా, పిపిన్ కుమార్ జైన్, సాది పద్మారెడ్డి, ఉమ్మడి స్వాతి, రెయ్యి వెంకటరమణ, అనిల్ కుమార్ రాజు, వావిళ్ళపల్లి ప్రసాద్, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీఎం పాలెం పోలీసులు పనితీరు భేష్..

- కిడ్నాప్..హత్యాయత్నం కేసులో పురోగతి
- ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై రాము
- కేసులో ఐదుగురు ముద్దాయిల అరెస్టు
- పీఎం పాలెం పోలీసులకు సిపి అభినందనలు





**మధురవాడ, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** ఓ కేసులో పిఎం పాలెం పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేశారు.ఓ వ్యక్తిపై ఐదుగురు నిందితులు దాడి చేసిన ఘటనలో బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పీఎం పాలెం పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. విచారణలో మొదటగా నలుగురు ముద్దాయిలను అరెస్టు చేయగా తర్వాత పరారీలో ఉన్న ఐదవ ముద్దాయిని కూడా అరెస్టు చేయడం జరిగింది. ఈ కేసులో ఎస్సై రాము చాకచక్యంగా వ్యవహరించి ముద్దాయిలను పట్టుకోవడంలో మరింత ప్రతిభ కనబరిచారు. అక్టోబర్ 31న సాయంత్రం 6:30 గంటల సమయంలో పీఎం పాలెం మధురవాడ ఏరియా నుండి మద్ది రాకేష్ రెడ్డి అనే యువకుడిని ఆర్ హెచ్ కాలనీ అలాగే పీఎం పాలెంకు చెందిన ముగ్గురు యువకులు ఒక వాహనంపై ఎక్కించుకొని శంభువానిపాలెం డ్యాం వైపు తీసుకువెళ్ళి అక్కడ ఇంకో ఇద్దరు మొత్తం ఐదుగురు కలిసి అతనిపై దాడి చేయడం జరిగింది. అయితే వీళ్ళందరూ ఒకరికి ఒకరు తెలిసినవాళ్లు కావడం విశేషం.వాళ్ల మధ్య గతంలో చిన్నచిన్న గొడవలు ఉన్నాయి. పాత కక్షలు నేపథ్యంలో ఆ వ్యక్తిని కిడ్నాప్ చేసి అతనిపై దాడి చేయడం జరిగింది. ఆ వ్యక్తి తప్పించుకొని వచ్చి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. విచారణ అనంతరం ఈ కేసులో ముద్దాయిలుగా ఉన్న ఐదుగురిని అరెస్టు చేయడం జరిగింది. వారిలో వెంకటేష్, మనోహర్ గిరీష్ ,సయ్యద్ రెహ్మాన్ అలియాస్ మున్నా (రౌడీషీటర్ ), కృపా రక్షక్ లు ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు.నవంబర్ 1న నలుగురు నలుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది.పరారీలో ఉన్న ఐదవ ముద్దాయి అయినటువంటి కృపా రక్షక్ ను ఆదివారం అదుపులోకి తీసుకొని అతనిని కూడా రిమాండ్ కి తరలించారు.నార్త్ ఏసీపీ అప్పలరాజు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి విచారణ చేపట్టి మీ కేసులో నిందితులను అరెస్టు చేసిన ఎస్ఐ రాముకు సిపి అభినందనలు తెలియజేశారు.

# మత్స్యకారులకు ప్రభుత్వం చేయూత

**– నిత్యావసర సరుకులు అందజేసిన చేసిన కార్పొరేటర్ మొల్లి హేమలత**



**మధురవాడ, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** తుఫాన్ కారణంగా ఉపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం అందించిన నిత్యావసర సరుకులను 5వ వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు మొల్లి హేమలత ఆదివారం పంపిణీ చేశారు. మధురవాడ 5వ వార్డ్ పరిధిలోని తుఫాను బాధితులకు సాయం అందించారు. ప్రతి కుటుంబానికి 50 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, లీటరు వంట నూనె, కిలో చొప్పున బంగాళాదుంపలు, ఉల్లిపాయలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ తుఫాన్ తీవ్ర ప్రభావం చూపించినప్పటికీ, స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చొరవతో అధికారులు, సిబ్బంది నష్టం నివారణ చర్యల్లో ఎంతగానో శ్రమించారని ప్రశంసించారు. ఉపాధి కోల్పోయిన మత్స్యకారులను ఆదుకోవడంలో ప్రభుత్వం తరపున పూర్తి సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వాండ్రాశి అప్పలరాజు, వార్డ్ అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈగల రవికుమార్, కొండపు రాజు, శ్రావణ్, సరస్వతి, అన్నపూర్ణ నూకరాజు, రవి, శ్రీను, రమణమూర్తి, నారాయణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పద్మనాభం చిన్నాపురం దారి "నరకానికి రహదారి"

- గుంతలమయంగా పద్మనాభం - చిన్నాపురం రోడ్డు
- ఈ మార్గాన ప్రయాణించాలంటే నరకానికి ప్రయాణించినట్టే
- భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు
- ఎంతోమంది జీవితాలను నాశనం చేసిన పద్మనాభం-చిన్నాపురం రోడ్డు
- అనంతుని దీపోత్సవం కోసమైనా రోడ్లు వేయాలి
- నిద్రమత్తులో సంబంధిత అధికారులు



**పద్మనాభం, అక్టోబర్ 24, మేజర్‌న్యూస్:** పద్మనాభం-చిన్నాపురం రహదారి గుండా ప్రయాణించాలంటే ప్రజలు నరకయాతన పడుతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఈ రోడ్డును పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రజా ప్రతినిధులు ఎలక్షన్ సమయంలో వచ్చి, వాళ్ల యొక్క రాజకీయ లబ్ది కోసం హామీలు ఇచ్చి వెళ్ళిపోతున్నారు. కానీ వారు అధికారంలోకి వచ్చాక, ఇచ్చిన హామీలను గాలికి వదిలేస్తున్నారు.

**గుంతల మయంగా పద్మనాభం-చిన్నాపురం రోడ్డు!!**

పద్మనాభం నుండి చిన్నాపురం వెళ్లే రోడ్డులో ఎక్కడికక్కడ గుంతలు ఏర్పడడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంది. ఇటువంటి గుంతలమయమైన రోడ్డును పట్టించుకునే నాధుడే లేరని వాహనచోదకులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు పది సంవత్సరాల నుండి పద్మనాభం- చిన్నాపురం రోడ్డు ఇదే పరిస్థితి నెలకొని ఉన్నప్పటికీ ఎవరు పట్టించుకోకపోవడంతో వాహనచోదకులు ప్రభుత్వాలపై తీవ్ర విమర్శలు చేసే పరిస్థితి నెలకొంది.

**భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు!!**

దాదాపు పది సంవత్సరాలు పైగా పాడై ఉన్న ఈ రోడ్డుకు తోడు ఈ సంవత్సరం భారీ వర్షాలు కురవడంతో పద్మనాభం-చిన్నాపురం రోడ్డు దయనీయపరిస్థితికి చేరుకుంది. భారీ వర్షాలు కురవడంతో ఈ గుంతలమయమైన రోడ్డులో వర్షపు నీరు చేరి వాహన చోదకులకు ప్రయాణం చేసే సమయంలో రోడ్డు కనిపించని పరిస్థితికి నెలకొంది. మొంథా తుఫాన్ కారణం చేత కురిసిన భారీ వర్షాలకు చిన్న గుంతలు కాస్త పెద్ద గొయ్యిలుగా తయారయ్యాయి. ఈ భారీ వర్షాలకు అక్కడక్కడ బాగున్నచోట కూడా రోడ్డు దెబ్బతిన్నాయి.

**ఎంతోమంది జీవితాలను నాశనం చేసిన పద్మనాభం-చిన్నాపురం రోడ్డు**

పద్మనాభం-చిన్నాపురం రోడ్డు మార్గన ప్రయాణించే వాహన చోదకుల ఎంతోమంది జీవితాలను, ఎంతోమంది ఆశయాలను ఈ రోడ్డు నాశనం చేసింది. కుటుంబ పోషణకై ఉద్యోగం నిమిత్తం, కూలి పని చేసుకునే వాళ్ళు ఈ మార్గాన ప్రయాణం చేసేటప్పుడు పూర్తిగా గుంతల మయమైన ఆ రోడ్డులో వాహనాలు జారిపడి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది. తీవ్ర పేదరికంలో పుట్టి వాళ్ళు, మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన వాళ్ల యొక్క ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రయత్నాలు చేస్తున్న ఎంతోమంది యువకుల జీవితాలను ఈ పద్మనాభం-చిన్నాపురం రోడ్డు నాశనం చేసింది. ఈ గుంతలమయమైన రోడ్డులో ప్రయాణం చేసే యువకులు యొక్క వాహనాలు అదుపుతప్పి మంచాన పడిపోయిన పరిస్థితి నెలకొంది. కుటుంబాలకు తోడుగా ఉండవలసిన ఇంట్లో యజమాని మంచం పట్టే పరిస్థితి నెలకొన్నప్పుడు, అటువంటి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడిపోయే పరిస్థితి ఈ రోడ్డు తీసుకువచ్చింది. పద్మనాభం మండలం లో ఉన్న అన్ని గ్రామాలకు విశాఖపట్నం దూరంగా ఉండడం చేత, ఎవరికి ఏ అవసరం వచ్చినా కూడా పద్మనాభం ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ విజయనగరం వెళ్లవలసిన పరిస్థితి ఉంది. ఇలా ప్రయాణం చేసే సమయంలో ఎంతోమంది వాహనచోదకుల వాహనాలు అదుపుతప్పి తీవ్రమైన ప్రమాదాలు ఈ మార్గంలో జరిగాయి.



**గాఢ నిద్రలో సంబంధిత అధికారులు**

ఎంతోమంది జీవితాలను నాశనం చేసిన ఈ పద్మనాభం చిన్నాపురం రోడ్డు ను పట్టించుకోవలసిన అధికారులు గాఢ నిద్రలోకి వెళ్లిపోయారా అనే సందేహాలు వాహన చోదకులు వ్యక్తం చేస్తున్నారు. దాదాపు పది సంవత్సరాలుగా ఈ రోడ్డు పరిస్థితి ఇలా గుంతల మయం అయినప్పటికీ సంబంధిత అధికారులు ఎవరూ కూడా రోడ్డు వెయ్యకపోగా, కనీసం గుంతలు కప్పే కార్యక్రమం కూడా చేపట్టకపోవడం విశేషం. భారీ ప్రమాదాలు నెలకొన్న సమయంలో కూడా ఈ గుంతలమయమైన రోడ్డు మార్గాన్ని కనీసం సంబంధిత అధికారులు ఎవరూ కూడా సందర్శించకపోవడం చూసి వాహనదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ పద్మనాభం-చిన్నాపురం రోడ్డు మార్గాన నూతన నిర్మాణం చేపట్టాలని వాహనచోదకులు సంబంధిత అధికారులను వేడుకుంటున్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు

# వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**ఆనందపురం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే విధంగా సన్నాహాలు చేస్తుండడం చాలా బాధాకరమని అందులో భాగంగా వైఎస్సార్సీపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు పిలుపుతో ఆదివారం ఆనందపురం మండలంలో శొంఠ్యాం గ్రామపంచాయతీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఏర్పాటు చేసి సుమారు 1000 సంతకాల వరకు సేకరించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకురాలు మజ్జి సిరమ్మ, జడ్పిటిసి కోరాడరాడ వెంకటరావు, మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, సర్పంచ్ లెంక లావణ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను లెంక. రాంబాబు. ముసలి నాయుడు షిణగం రాంబాబు జి. రవి వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా కోటి సంతకాల సేకరణ

**– డాక్టర్ వింగ్ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ నాయుడు**



**ఆరిలోవ, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసిపి పార్టీ జాతీయ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు నేతృత్వంలో విశాఖ తూర్పు డాక్టర్ వింగ్ విభాగం అధ్యక్షులు ఆర్ఎస్ నాయుడు విశాఖ తూర్పులో ఉన్న ప్రజలకు మెడికల్ కాలేజీల అవశ్యకత వివరించి కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ముందుకు దూసుకుపోతున్నారు. ఆరిలోవ, తోట గరువు, పెదగదిలి, హనుమంతువాక, రవీంద్ర నగర్ ఎంవిపి కాలనీ ప్రాంతాలలో ఎక్కువమంది ప్రజలతో కరపత్రాలపై సంతకాల సేకరణ చేసినట్లు తెలిపారు. 2029 ఎన్నికల్లో వైయస్సార్సీపి పార్టీ ఘన విజయంతో గెలుపొందేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న డాక్టర్ ఆర్ఎస్ నాయుడు పేర్కొన్నారు.

# 5వ వార్డులో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**మధురవాడ, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పరంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణం వ్యతిరేకిస్తూ వైయస్సార్సీపి భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శీను) ఆదేశాల మేరకు వైస్సార్సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్, 5వ వార్డు మాజీ కార్పొరేటర్, వార్డు వైసీపీ అధ్యక్షులు పోతిన హనుమంతరావు ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం నగరంపాలెం గ్రామంలో ఇంటింటా తిరుగుతూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ కళాశాలల ప్రైవేటీకరణ వలన వచ్చే నష్టాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో నాగోతి సత్యనారాయణ, నాగోతి అప్పలనరసయ్య(బాబులు),నాగోతి సత్యాంబాబు (నాయుడు),సత్యాల తాతారావు, నాగోతి చిన్నారావు, నాగోతి కనకరాజు (చిన్న)నాగోతి వెంకట జ్యోతిష్, నాగోతి సురేష్, మరుపిళ్ళ ఆదినారాయణ, నాగోతి నరేష్, తదితరులు పాల్గొన్నారు.




## బైకు బోల్తాపడి ఇద్దరికి గాయాలు





**రామభద్రపురం, నవంబరు 2, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని బాడంగి రోడ్డు గ్యాస్ ఆఫీసు దగ్గర ఆదివారం మధ్యాహ్నం బైకు బోల్తాపడి ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయని ఏఎస్ఐ అప్పారావు తెలిపారు. బాడంగి మండలం పూడివలస గ్రామానికి చెందిన బోను గౌరమ్మ, మెంటాడ మండలం పోరాంగ్రామానికి చెందిన అన్నంనాయుడు బైకుపై బాడంగినై పు వెళుతుండగా రోడ్డు గతుకుల్లో బైకు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో బోను గౌరమ్మ తలపై తీవ్ర గాయాలు కావడంతో ఇద్దరిని బాడంగి సీహెచ్సీకి తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## శివాలయాలను పరిశీలిస్తున్న ఎస్ఐ సాగర బాబు



**తెర్లాం, నవంబరు 2, మేజర్‌న్యూస్:** కార్తీకమాసం అంటేనే ఓ ప్రత్యేకత ఉంది అందులో భాగంగా కార్తీక్ మాసంలో భక్తులు అధిక సంఖ్యల లకు శివాలయాలకు దర్శనం కోసం బారులు తీరిన సంఘటనలు కోకోల్లాలునే చెప్పాలి .అందులో భాగంగా భక్తులు దర్శనం కోసం ఏ విధమైన ఇక్కట్లు ఎదుర్కొంటున్నారో అన్న ఉద్దేశంతో స్థానిక ఎస్సై సాగర్ బాబు ఆదివారం పలు శివాలయం వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా కూనాయ వలస తెర్లాం పెరుమాలి కొరటాం నెమలం గ్రామాల్లో ఉన్న శివాలయాలను పరిశీలించి అక్కడ ఉన్న ఆలే కమిటీ నిర్వాహకులకు పలు రకాల సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల కోసం ఏర్పాటుచేసిన భద్రత క్యూ లైన్ మంచినీటి సరఫరా ప్రసాదాల కేంద్రాలను గుడికి వచ్చే భక్తులుకు సరైన రీతిలో సేవలు అందించాలని ఆయన సూచించారు.భక్తులకు ఏ విధమైన కష్టాలు నష్టాలు జరగకుండా చూడాలని ఆయన సూచించారు ఈ సందర్భంగా ఆయనతో పాటు ఏఎస్ఐ భాస్కరరావు పోలీసులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు ఉన్నారు.

## గాదెలమర్రివలస లో కోటి సంతకాల సేకరణ



**మెరకముడిదాం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు కోటి సంతకాల సేకరణ ఆదివారం మెరకముడిదాం మండలం గేదల మర్రివలస లో చేపట్టారు. మాజీ మండల పార్టీ అధ్యక్షుడు తాడ్డి. వేణుగోపాల రావు ఈ కార్య క్రమంలో పరిశీకునిగా హాజరు అయ్యారు. పంచాయతీ సర్పంచ్ అట్టాడ.దేవా , మాజీ సర్పంచ్ నేరేళ్ల. నారాయణ రావు లు తొలి సంతకం తో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పంచాయితీ పరిధిలో గల అన్ని గ్రామాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాశీబుగ్గ తొక్కిసలాట బాధాకరం

**: ఎమ్మెల్యే అదితి గజపతిరాజు**



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో తొమ్మిది మంది మరణించడం బాధాకరమని ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు అన్నారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ ఆలయం ప్రైవేట్ వ్యక్తులు నిర్వహిస్తున్నది కావడం, ముందుగా పోలీస్ వారికి ఎటువంటి సమాచారం లేకపోవడం, అనుకున్న దానికంటే అత్యధికంగా భక్తులు రావడం వల్ల ఈ దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందని చెప్పారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా ఉండేలా క్యాబినెట్ సమావేశంలో చర్చించి విధివిధానాలు రూపొందిస్తామని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తెలిపారని అన్నారు. అదేవిధంగా మరణించిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 15 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 2 లక్షలు మొత్తం రూ.17 లక్షలు ఆర్థిక సాయంతో పాటు, తీవ్రంగా గాయపడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 3 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ. 50 వేలు మొత్తం రూ.3.50 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించాయని తెలిపారు. ఈ సమావేశంలో తెలుగు మహిళ జిల్లా కార్యదర్శి అనురాధ బేగం , టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షుడు గంటా రవి, మండల పార్టీ అధ్యక్షుడు గంటా పోలినాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రోతు వెంకట నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

# తొక్కిస లాట సంఘటనను దృష్టి మరల్చేందుకు ...

**: మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్**



**లక్క వరపు కోట, నవంబర్ 2, మేజర్ న్యూస్:** నిన్న వైకుంఠశుద్ధ ఏకాదశి పర్వదినం సందర్భంగా కాశీబుగ్గలోవెంకటేశ్వర స్వామి ఆలయలో భక్తుల మధ్య జరిగినటువంటి తొక్కిసలాటలో మరణించిన వారితో రాష్ట్రమంతా దిగ్భ్రాంతితో ఒకవైపు ఉంటేటీడీపీ కూటమి ప్రభుత్వం వాటిని నుండి ప్రజల దృష్టిని ఆలోచనలు మరల్చేందుకు ఈ సంఘటనకు కారణం అయినా నిజమైన నిందితులు అయిన వారు తెలుగుదేశం కార్యకర్తల కావడం వలనవారిని ఏమి చేయకుండావైసీపీ పార్టీ మాజీ మంత్రివర్యులు జోగి రమేష్ ని అరెస్ట్ చేయడం కేవలం ప్రజల తాలూకా ఆలోచనని కాశీబుగ్గ సంఘటన నుండి మరల్చడానికి ఆడిన రాజకీయ డ్రామా మాత్రమే అని జరాష్ట్ర వైసీపీ పార్టీ పంచాయతీ రాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి ఎల్ కోట ఎంపీపీగేదెల శ్రీనివాసరావు అన్నారు ఆదివారం అయన విలేకరులతో మాట్లాడుతు ఇటువంటి డైవర్షన్ పాలిటిక్స్ చేయడం చంద్రబాబు నాయుడుకి అలవాటే అని ఇదివరకు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గోదావరి పుష్కరాల్లో జూలై 14 2015 లో 27 మంది తొక్కిశాలాట లో చనిపోగాఅనేక మంది గాయపడ్డారు అని అలాగే ఆయన పార్టీ మీటింగ్లో కందుకూరు గుంటూరు అలాగే ఆయన ముఖ్యమంత్రి అయినప్పుడు నుండి తిరుపతిలో గానీ సింహాచలంలో గాని నేడు కాశీబుగ్గలో గాని జరిగిన సంఘటన లో ఎందరో చనిపోవడం టీడీపీ ప్రభుత్వ పాలకుల బాధ్యతారాహిత్యం కీ నిలువెత్తు సాక్ష్యలుగా పేర్కొన్నారు ఇలా బాధ్యత రహితంగా వుంటూ బాధితులకు కేవలం నష్టపరిహారం ఇస్తూ చేతులు దులుపుకుంటే సరిపోదు అన్నారు ఇటువంటి సంఘటనలు జరుగుతున్నప్పటికీ ఈ ప్రభుత్వం ఇంత నిర్మిక్ష్యంగా వ్యవహరించడం చాలా దారుణంఅని శాంతిభద్రతలు పట్టించుకోకుండా కేవలం ప్రచారం కోసం మాత్రమే ప్రాకులాడే ఈ ప్రభుత్వంఅధికారం లోకి రావడం ఈ రాష్ట్ర ప్రజల పాలీట ఒక దౌర్భాగ్యం అని అన్నారు కాశీబుగ్గ సంఘటనలో చనిపోయిన వారి కుటుంబాలకు ఎంపీపీ తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు ఇక నుంచి అయినా ప్రభుత్వం బాధ్యత గా వ్యహరిస్తూ అమాయకులు ప్రాణాలు పోకుండా తగిన చర్యలు తీసుకోవాలి అని సూచించారు.

## మండల కేంద్రం లో సమస్యల పరిష్కారం కై ఎమ్మెల్యే కీ వినతి



**లక్కవరపుకోట, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ ఎల్ కోట మండల ఆత్మీయ సమావేశం లక్క వరపు కోట మండల కేంద్రం లో ఆదివారం పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం కోసం చర్చించుకుని పలు నిర్ణయాలు తీసుకున్నారు కున్నారు ఈ సమావేసానికి ఎల్ మండలంలో ఉన్న ప్రతి గ్రామం నుండి జన సైనికులు హాజరై జన సైనికులు తమ గ్రామాలలో ఎదుర్కొంటున్న పలు సమస్యలు పై వారు ఎదుర్కొనే ఇబ్బందులను కూటమి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిని దృష్టి కీ పార్టీ ఇంచార్జి ఓబ్బిన సత్యన్నారాయణ దృష్టి కీ తీసుకొని వెళ్లడం జరిగింది అలాగే వినతి పత్రం ద్వారా ఎమ్మెల్యే లలిత కుమారి కీ వివరించినట్లు ఫిరోజ్ తెలిపారు దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి జన సైనికుల సమస్యలను తొందర్లో అన్ని పరిష్కరిస్కరిస్తాను అని హామీ ఇచ్చి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు షేక్. ఫిరోజ్, రావాడ నాయుడు,వీర మహిళ ఎర్ర వెంకటలక్ష్మి, లంక రామారావు,పవన్, శివాజీ, జామి రాజు, అప్పలనాయుడు, రవితేజ, నాని, గుడిసె సతీష్, శ్రీను, గోవిందా, రఘు, మహేష్, సత్యనారాయణ, మల్లు రాజు, కృష్ణ, సీతారాంపురం రాజు ,నాగేష్ , రమేష్ జనసేన నాయకులు జన సైనికులు పాల్గొన్నారు.

## నిస్వార్థ సేవలే కారుణ్య సంస్థ లక్ష్యం

**– కారుణ్య ఫౌండేషన్ నూతన కమిటీ నియామకం: జె సి రాజు**




**బొబ్బిలి, నవంబర్ 02, మేజర్‌న్యూస్:** అభాగ్యులకు, పేదలకు నిస్వార్థంగా సేవలందించటమే కారుణ్య సంస్థ లక్ష్యమని ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ జె సి రాజు అన్నారు. ఆదివారం సంస్థ కార్యాలయంలో చైర్మన్ జె సి రాజు కారుణ్య సంస్థ సభ్యులతో నూతన కమిటీ నియామక ప్రక్రియ కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన కమిటీ వ్యస్థాపక చైర్మన్ గా జె సి రాజు. ఉపాధ్యక్షులు ...నాగురు రమేష్ కార్యదర్శి...సి హెచ్ జె ప్రవీణ్ కుమార్, సంయుక్త కార్యదర్శి .కె రామ కృష్ణ, కోశాధికారి..ఏ చిన్నారావు.లీడ్ ఆర్గనైజర్..డేవిడ్ జె విక్టర్ ట్రస్టీ లుగా..పి వి ఏ మెర్సీ బాయ్, పి వి విమల కుమారి లను సభ్యులు ఎంపిక చేశారు. కార్యవర్గ సభ్యులుగాలి జి సిహెచ్ జి శర్మ, అర్ ఎన్ రాజు. కృష్ణ మోహన్. యుగంధర్. సోమేశ్వర రావు లను నియమించారు. ఈ సందర్భంగా జె సి రాజు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా కారుణ్య సంస్థద్వారా ఎన్నో సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని , నమ్మకమైన సేవా సంస్థగా,నిస్వార్థ సేవలు అందించే సంస్థగా సమాజంలో గుర్తింపు పొందిన సంస్థ కారుణ్య ఫౌండేషన్ అని అన్నారు.కమిటీ ప్రతినిధులు సభ్యులు నిస్వార్థసేవలు అందించాలని కోరారు. సమావేశంలో సభ్యులు శంకర రావు, చంద్ర రావు అశోక్, శ్రీనివాసరావు ,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి అపూర్వ స్పందన

– యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య

**నరసన్నపేట, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా పోలాకి మండలం పిన్నింటిపేట జంక్షన్ లో కోటి సంతకాల స్టాల్ ఏర్పాటు చేసి ప్రజలు , వర్తకులు , విద్యార్థులు, కాలశీలు వద్ద సంతకాలు సేకరించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య . కార్యక్రమం లో మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమానికి ప్రజలు విద్యార్థులు ఉద్యోగులు స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు పెడుతున్నారని అన్నారు . కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని మార్చుకోకపోతే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అలాగే ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు , నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు



సాలిన నగేష్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, రాష్ట్ర యువజన కార్యదర్శి చింతు రాఘవ, మండల బూత్ కమిటీ అధ్యక్షులు చింతాడ ఉమా మహేశ్వరరావు , మండల పంచాయతీ రాజ్ అధ్యక్షులు దంత రమణ, సర్పంచ్లు , ఎంపిటిసిలు, కార్యకర్తలు హాజరైనారు.

# ప్రజల మనిషి... ఎర్రన్నాయుడి ఆశయాలే మాకు స్ఫూర్తి

– కేంద్ర మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు

: ఎమ్మెల్యే శంకర్

**శ్రీకాకుళం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** దివంగత రాజకీయ ఉద్దండులు, మాజీ కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు జిల్లాకు, రాష్ట్రానికి అందించిన సేవలు చరిత్ర పుటల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ పేర్కొన్నారు. ఎర్రన్నాయుడు 13వ వర్ధంతి సందర్భంగా, నగరంలోని అరసవిల్లి మిల్లు జంక్షన్ వద్ద ఉన్న 80 అడుగుల రోడ్డులో ఆయన విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, జిల్లా యంత్రాంగం, పార్టీ శ్రేణులతో కలిసి ఆదివారం ఉదయం ఘనంగా పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ, ఎర్రన్నాయుడు నిజమైన ప్రజా నాయకుడు. ఆయన కేవలం పదవులకే పరిమితం కాలేదు. జిల్లా ప్రజల కష్టాలను, అవసరాలను తన కష్టాలుగా భావించి, అభివృద్ధిని పరుగులు పెట్టించడానికి నిరంతరం శ్రమించారు. ఆయన ఆశయాల స్ఫూర్తితోనే, మేము కూడా శ్రీకాకుళం అభివృద్ధికి కట్టుబడి ఉంటాం. నేటి యువత, ఆయన చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకోవాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర




మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొన్నారు. ఆయన తండ్రి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, శ్రీకాకుళం జిల్లా కీర్తి ప్రతిష్టలను దేశ స్థాయిలో ఇనుమడింపజేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఎర్రన్నాయుడు గారు చూపిన మార్గంలోనే ముందుకు సాగుతూ, జిల్లా సమగ్రాభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందిస్తామని రామ్మోహన్ నాయుడు గారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, జిల్లా అధికారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై, తమ ప్రియతమ నేత సేవలను గుర్తు చేసుకున్నారు.

## రైతులను అన్ని విధాల ఆదుకుంటాం...

– బెంగళూరులో ఉండి మాట్లాడుతున్న జగన్

– వల్లభరాయపాడు సభలో మంత్రి అచ్చెన్నాయుడి వ్యాఖ్యలు



**నందిగాం, నవంబర్, 02, మేజర్‌న్యూస్:** మొంథా తుపానుకి పంట కోల్పోయిన ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలం వల్లభరాయపాడులో శనివారం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పంట నష్టాలను తీసుకువెళ్లారని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిపి రైతులను న్యాయం చేస్తామని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ బెంగళూరులో ఉండి తుపాను కోసం మాట్లాడుతుండడం విడ్డూరంగా ఉందని, తుపాను సమయంలో రాష్ట్రానికి ఆయన వచ్చే దాఖలాలే లేవన్నారు. విపత్తు సమయంలో, అధికారులను ముందుండి నడిపించడం ఒక్క చంద్రబాబునాయుడికే దక్కిందని 2018 అక్టోబరు 10న వచ్చిన తిత్లీ తుపానునుకి విద్యుత్తు సుమారు 2 నెలల వరకు సరఫరా ఉండదని అంతా భావించారని ఆ సమయంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు కేవలం 10 రోజుల్లోనే విద్యుత్తు సరఫరాను తీసుకు వచ్చారని గుర్తు చేశారు. అంతకు ముందు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పినకాన అజయకుమార్, మళ్ల బాలకృష్ణ పోలాకి చంద్రశేఖరరావు, సనపల కూర్మనాయకులు, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

## తొక్కిసలాటలో శివరాంపురం మహిళ మృతి

**నందిగాం, నవంబర్ 02, మేజర్‌న్యూస్:** పలాస మండలం కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం జరిగిన తొక్కిసలాటలో నందిగాం మండ లం శివరాంపురం గ్రామానికి చెందిన చిన్ని యశోదమ్మ (54) మృతి చెందారు. యశోదమ్మకి యవ్వనంలో వివాహం జరిగింది. వజ్రపుకొత్తూరు మండలం పాతటెక్కలి ఇచ్చారు. ఆమె భర్త విడాకులు ఇచ్చివేయడంతో శివరాంపురం తల్లిదండ్రుల వద్దకి వచ్చి బతుకు సాగించింది. తల్లిదండ్రులు మృతి చెందడంతో ఆమె అన్నయ్య చిన్ని నాయప్పు ఆశ్రయమిచ్చారు. నాయప్పు మృతి చెందగా నాయప్పు భార్య రమణమ్మ వాళ్లింటి పక్కన 'మరో' ఇల్లు కట్టి ఇవ్వగా ఆ ఇంట్లో తలదాచుకొని బతుకు తోంది. శనివారం ఏకాదశి కావడంతో కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయా నికి వెళ్లి వస్తానని తన ఒదిన రమణమ్మకి చెప్పి బయలుదేరి వెళ్లి అనంత లోకాలకు వెళ్లిపోవడంతో బంధువులు, గ్రామస్థులు కన్నీరు మున్నీరౌతున్నారు. కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగిన సంఘటనలో నందిగాం మండలం రౌతుపురం గ్రామానికి చెందిన బడియా కళావతికి గాయాలవ్వగా శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కళావతికి భర్త నరసింహామూర్తి, కుమారుడు వెంకటేష్ ,కుమార్తె పద్మ ఉన్నారు. పద్మకు వివాహం జరిగింది.






నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడి



**శ్రీకాకుళం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** నేడు(సోమవారం)(03.11.2025) ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో ఉదయం 10:00 గంటలు నుండి నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో ఆదివారం వెల్లడించారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100 (డబల్ వన్ డబల్ జీరో)కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రమాద ఘటన పై వైసీపీ శవ రాజకీయం..

– భక్తుల మరణం తీవ్ర బాధాకరం

– సహాయక చర్యల్లో జిల్లా అధికారుల పనితీరు అమోఘం.

– కళింగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ రోణంకి

**నరసన్నపేట, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం జరిగిన తొక్కిసలాటలో 9 మంది మరణించడం అత్యంత బాధాకరమని, మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణం నాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాద సంఘటన జరిగిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అధికారులు, మంత్రులు హుటా హుటిన ఆ ప్రాంతానికి చేరుకొని అందించిన సేవలు ప్రతిస్పందించిన విధానము రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ చూడలేదని, సంఘటన జరిగిన వెంటనే సహాయక చర్యలను జిల్లా అధికారులు అందించారన్నారు. ఒక ప్రైవేటు వ్యక్తిచే నిర్వహించబడుతున్న దేవాలయంలో జరిగిన ప్రమాదంపై వైసీపీ నాయకులు స్పందించిన విధానము హేయమైన చర్యగా అభివర్ణించారు. గత నాలుగు నెలల క్రితం ప్రారంభించబడిన ఈ దేవాలయంలో ఉన్న నిబంధనల మేరకు ప్రతిరోజు 12 గంటలకు దర్శనం నిలుపుదల చేస్తారు, మళ్లీ మధ్యాహ్నం 3 గంటలకు దర్శనం ప్రారంభిస్తారు. అంతవరకు వేచి ఉండేందుకు నచ్చని భక్తులు కొంతమంది ప్రవేశ ద్వారం ద్వారా తిరుగు ముఖం పట్టడంతో గుడిలోకి వెళ్తున్న వారు లోపల నుండి వస్తున్న వారు ఒకేసారి తోపులాటకు దిగడంతో ఈ సంఘటన జరిగిందన్నారు. సుమారు 2000 నుండి 3000 మంది భక్తులు దర్శించుకోవడానికి అనువైన స్థలంలో ఒకేసారి 20 వేల నుండి 25 వేల వరకు భక్తులు చేరుకోవడంతో తోపులాట జరిగి అనుకోని ప్రమాదం సంభవించి భక్తులు మరణిస్తే సానుభూతి ప్రకటించవలసిన వైకాపా నాయకత్వం, మాజీ మంత్రులు శవరాజకీయాలు చేస్తూ ప్రభుత్వం తప్పిదమని చూపించే ప్రయత్నం చేసి ప్రజలలో అబాసు పాలయ్యారని, సహాయ చర్యల్లో పాల్గొని జరిగిన సంఘటన పట్ల సానుభూతి చూపించవలసిన వైసిపి ప్రభుత్వంపై బురద చల్లేందుకు ప్రయత్నించడం వారి కుటిల రాజకీయ నీతికి నిదర్శనం అని కృష్ణం నాయుడు అన్నారు. ప్రభుత్వం అందించిన సహాయక చర్యలు, అందించిన సహాయానికి ప్రజలందరూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని, ఒక్క వైసీపీ నాయకులు మాత్రం రాజకీయ లబ్ది కోసం ప్రయత్నిస్తున్నారని మానవతా దృక్పథంతో జరిగిన సంఘటన పట్ల వ్యవహరించాలి, ఇప్పటికైనా వైసీపీ నేతలకు మంచి బుద్ధిని ప్రసాదించాలని భగవంతుని కోరుకుంటున్నట్లు కృష్ణం నాయుడు అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం, జిల్లా అధికారులు అందించిన సహాయక చర్యలకు వ్యక్తిగతంగా అభినందిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.



# నన్నయ యూనివర్శిటీ వీసీ ఆచార్య ప్రశన్న శ్రీకి రామోజీ ఎక్సలెన్స్ అవార్డు 2025 ఎంపిక

**విశాఖఎడ్యుకేషన్, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** రాజమండ్రి ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎస్ ప్రశన్నశ్రీ ఆసాధారణ కృషికి శ్రేష్టతకు అంకిత భావానికి గుర్తింపుగా రామోజీ ఫిల్మ్ సిటీ లో రామోజీ ఎక్సలెన్స్ అవార్డు 2025 కి. ఎంపికయ్యారు. హైదరాబాద్ ఫిలిం సిటీలో నవంబర్ 16 న రామోజీ ఎక్సలెన్స్ ఆవార్డును అందుకో నున్నారు. ఆచార్య ప్రశన్న శ్రీకి పతకం, జ్ఞాపిక తోపాటు రూ. 10 లక్షల రూపాయలు. కూడా ప్రధానం చేయనున్నారు. ఆచార్య ప్రశన్నశ్రీ ఆంధ్రాయూనివర్శిటిలో ఇంగ్లీషు విభాగంలో సీనియర్ ప్రొఫెసర్ పని చేసారు. 19 గిరిజన భాషలను సృష్టించడం ద్వారా చరిత్ర నెలకొల్పారు. ఆమె. అవిశ్రాంత కృషి అంతరించిపోతున్న భాషలు సంస్కృతులను సంరక్షించి భవిష్యత్ తరాలు వారి గుర్తింపును స్వీకరించడానికి వీలు కల్పించారు. ఆచార్య ప్రశన్న శ్రీకి జాతీయ స్థాయి లో కూడా మంచి గుర్తింపు పొందారు. ఆచార్య ప్రశన్న శ్రీ చదువు ఆంధ్రాయూనివర్శిటి లో ఎం.ఎ.ను. 1986 లో చేసారు. పరిశోధన తిరుపతి శ్రీ పద్మావతి విశ్వవిద్యాలయం లో 1999 లో పూర్తి చేసారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచింగ్ ఎక్సపీరియన్స్ 36 ఏళ్లు. ఆచార్యురాలుగా 21 సంవత్సరాలు అనుభవం) కల్గి ఉన్నారు. ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫిబ్రవరి 19న ఆదికవి నన్నయ యూనివర్శిటి. వైస్ ఛాన్సలర్ గా నియమించారు. ఈమె ప్రధమంగా గిరిజన మహిళ యూనివర్శిటి వీసీ గా నియామకం జరగడంతో రికార్డు నమోదు అయింది ఇంతవరకు గిరిజన మహిళలు. యూనివర్శిటీ వీసీలు గా స్టేట్ యూనివర్శిటిల్లో నమోదు కాలేదు. పలు దేశాల్లో విజిటింగ్ ప్రొఫెసర్ గా కూడా ప్రయాణం సాగిస్తున్నారు. ఆచార్య ప్రశన్న శ్రీ ఇంగ్లీషు ప్రొఫెసర్ అయినప్పటికీ తెలుగు, హిందీ, తమిళ్, ఎరుకల, భగత, గడభ, కోయ, కొండదొర తదితర భాషలు మాట్లాడుతారు. 19 పు స్తకాలు రాసారు. కోఎడిటర్ గా 2, పుస్తకాలు అథరైజెడ్ గా 15 ఉన్నాయి. పబ్లికేషన్ 2. రీసెర్చ్ ఆర్టికల్స్ 21. ఇంటర్నేషన్ ఆర్టికల్స్ 100, మరో 7 ఆర్టికల్స్ అనుమతిలో



ఉన్నాయి. సదస్సులు 38 హాజరవ్వగా అంతర్జాతీయ సదస్సులు 18 పాల్గొన్నారు. 4 జాతీయ స్థాయి సదస్సులు నిర్వహించారు. అంతర్జాతీయ సదస్సులు 5 కండక్ట్ చేసారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు 2016 లో రాష్ట్ర ప్రభుత్వం అందించారు.. మరో సదస్సును కో ఆర్డినేట్ చేసారు. 22 వర్కుషాప్ లు హాజరయ్యారు. ఆంధ్రాయూనివర్శిటిలో వివిధ కీలక పదవులు నిర్వహించారు. రాష్ట్ర స్థాయి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వలు ఆవార్డులు అంతుకున్నారు. 2025 లో గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణా లో లైఫ్ టైం ఎచీవ్ మెంట్ అవార్డు తో పాటు భారత రాష్ట్రపతి ప్రధానమంత్రి చేతులు మీదుగా ప్రశంలు అందుకున్నారు. హెచ్ఎంటీవీ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ ఆవార్డును ప్రస్తుత తెలంగాణా గవర్నర్ చేతులు మీదుగా ఆచార్య ప్రశన్నశ్రీ కి అందజేశారు. అలాగే రతన్ సింగ్ మహీధ మెమోరియల్ అవార్డును గుజరాత్ ముఖ్యమంత్రి చేతులు మీదుగా ఆచార్య ప్రశన్నశ్రీ కి ప్రధానం చేసారు. ఈ సందర్బంగా ఏ యూ డైరెక్టర్ అఫ్ ఫీజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ ఎన్. విజయమోహన్, ఫీజికల్ ఎడ్యుకేషన్ వి భాగం హెడ్ ప్రొఫెసర్ ఏ. పల్లవి అభినందన తెలిపారు.

# వైస్సార్ సీపీవి శవ రాజకీయాలు

**– విఎంఆర్డీ ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్**




**విశాఖపట్నం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** వైయస్సార్సీపి శవ రాజకీయాలకు చిరునామాగా మారిందని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆరోపించారు. కాశిబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన దుర్ఘటనపై కూడా వైసిపి శవ రాజకీయాలు చేస్తూ ఆనంద పడుతుందన్నారు. కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన సంఘటన దురదృష్టకరమన్నారు. దేవాలయం పూర్తిగా ప్రైవేట్ యాజమాన్యంలో నడుస్తుందని చెప్పారు. నాలుగు నెలల క్రితం ప్రారంభించిన ఆలయంలో జరిగిన సంఘటన కి ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని వివరించారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు, ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర మంత్రులు అందరూ వచ్చి సహాయక చర్యలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం నుంచి కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన సంఘటన పై సమీక్షించి, అధికారులకు, మంత్రులకు తగిన సూచనలు చేశారన్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు , రాష్ట్ర మంత్రులు నారా లోకేష్ , అనిత, అచ్చెన్నాయుడు , కొండపల్లి శ్రీనివాస్ వంటి వారితో పాటు ఎమ్మెల్యే లు, ఎంపి తదితరులు సంఘటన జరిగిన ప్రదేశానికి వచ్చి ప్రమాద ఘటన వివరాలు తెలుసుకోవటంతో పాటు సహాయక చర్యలు చేపట్టారని చెప్పారు. ఇది కూటమి నాయకులకు ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు.

తుఫాను ప్రభావ సమయంలో కూటమి ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవటంతో వైసిపి నాయకులకు ఏమి చేయాలో తెలియక, కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రమాదశాతు జరిగిన సంఘటన తో అవకాశంగా తీసుకున్న వైసీపీ నేతలు శవ రాజకీయాలు చేసేందుకు ముందుకు వచ్చి, నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గతంలో కూడా మృత దేహాలను పట్టుకొని రాజకీయాలకు తెర తీశారని ఆరోపించారు. బస్ ప్రమాదం, మత సంఘర్షణలు జరిగిన సమయంలో వైసీపీ నేతలు చూసిన శవ రాజకీయాలు రాష్ట్ర ప్రజలు అందరూ చూసారని, వీరి ప్రవర్తన పై ప్రజలు సైతం చీదరించుకున్నారని ,ఐనా వారిలో మార్పు రాకపోవడం దురదృష్టకరమన్నారు. కూటమి ప్రభుత్వం పై ఉన్న అక్కసుతో వైసీపీ నేతలు చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. నిజంగా కూటమి ప్రభుత్వం పై ఆరోపణలు ఉంటే వైసీపీ నేత పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ కి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలని సవాలు విసిరారు.

# కాసులకు ఉన్న విలువ నోటీసులకు లేవా..?

- **నోటీసులు ఇచ్చారు ప్లాన్ ఎలా అప్రూవల్ చేశారు..?**
- **పట్టణ ప్రణాళిక విభాగానికి తూట్లు రోడ్డు వైండింగ్ ఆక్రమణ జీరో సెట్ బాక్స్ తో నిర్మాణం**
- **నిబంధనలను అతిక్రమిస్తే టిడిఆర్ ఎలా ఇచ్చారు ఆక్రమణ పై చర్యలు ఏవి**





**గోపాలపట్నం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** మహావిశాఖ నగరపాలక సంస్థ పరిధిలోగల జోనల్ కార్యాలయం ఎనిమిదో విభాగం వేపగుంట సచివాలయం సంఖ్య 471 పరిధిలో గోపాలపట్నం వైభవ్ జ్యువెలర్స్ ప్రక్కన స్టిల్ జి ప్లస్ ఫోర్ భారీ నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతుంది ఈ నిర్మాణానికి ఎటువంటి సెట్ బాక్స్ లేవు. 25 అడుగుల రోడ్డు వైన్డింగ్ ఆక్రమణ చేసి నిర్మాణం చేసి ఉన్నారు రోడ్డు వైండింగ్ నుండి నిర్మాణానికి ఏడడుగుల సెట్ బాక్స్ వదలవలసి ఉంటుండగా నిర్మాణం దారుడు ఇరు ప్రక్కల సెట్ బాక్స్ తో పాటు రోడ్డు వైండింగ్ ఆక్రమించారు ఈ మొత్తం ఆక్రమణతోనే స్టిల్టు జి ప్లస్ ఫోర్ నిర్మాణం పూర్తి చేశారు గతంలో ఈ నిర్మాణానికి జీరోస్ సెట్ బాక్స్ రోడ్డు ఆక్రమణ ఉన్న కారణంగా మొదటి రెండవ నోటీసులు టౌన్ ప్లానింగ్ వారు జారీ చేయడం జరిగినది నిర్మాణాన్ని గతంలో చాలా కాలం వరకు నిలుపుదల చేశారు అయితే ఈ మధ్యకాలంలో కొందరు అధికారుల చొరవతో నిర్మాణాన్ని తిరిగి పునర్ ప్రారంభించారు టిడిఆర్లు ఇచ్చి ఉన్నారు స్టిల్ టు ఫ్లోర్లో సబ్ సెల్లార్తో నిర్మాణాన్ని పూర్తి చేశారు వాస్తవానికి ఈ నిర్మాణం ముందువైపు వెనకవైపు రహదారులు ఉన్నాయి ఇరు ప్రక్కల రహదారి ఉండడం గమనార్హం కానీ ఈ నిర్మాణం యజమాని ఇరుపక్కల ఉన్న రోడ్డు వైండింగ్ను ఆక్రమిస్తూనే ఎటువంటి సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఇంతవరకు ఇచ్చిన నోటీసులకు సమాధానం ఎవరిస్తారు సమాధానం ఇవ్వకుండా నిర్మాణం ఎలా పూర్తి చేశారు వాస్తవానికి టౌన్ ప్లానింగ్ నియమ నిబంధనల ప్రకారం ఈ నిర్మాణానికి టిడిఆర్లు రావు గతంలో ఈ సర్వే నంబర్లు యుఎల్సిలో ఉన్నాయన్న అభియోగాలు కూడా ఉన్నాయి అయితే మహానగర అధికారులు మహాగణలు కాబట్టి ఏదైనా చేయగల సామర్థ్యం ఉన్నవారు కాసులుకున్న విలువ వ్యవస్థలో నిబంధనలకు నోటీసులకు చట్టాలకు లేవు కాసులు కక్కుర్తి పడే అధికారులు ఉన్నంతకాలం ఇటువంటి అరాచకాలను మనం ఎన్నో చూడవలసి ఉంటుంది అని ప్రజలు అంటున్నారు. స్థానిక ప్రజలు కమిషనర్ని సూటిగానే ప్రశ్నిస్తున్నారు గతంలో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన నిర్మాణాన్ని నిలుపుదల చేసిన అధికారులు మరల కొనసాగించడానికి గల కారణాలు అడుగుతున్నారు నోటీసులకు సమాధానం ఇవ్వకుండానే నిర్మాణం ఎలా పూర్తి చేశారు ఇంత భారీ ఎత్తున నిర్మాణం జరుగుతుంటే షడ్ బాక్స్ ను కూడా ఆక్రమించి పూర్తి స్క్వేర్ మీటర్స్ లో నిర్మాణం చేస్తే రేపు జరగరాని విపత్తు జరుగుతే ప్రజలు ప్రాణాలకు ఎవరు భరోసా ఇస్తారు ఫైర్ అండ్ సేఫ్టీ నిబంధనలను 119 జీవో ఉల్లంఘనంతో నిర్మాణం జరుగుతుంటే ఉన్నతాధికారులు ఏం చేస్తున్నట్టు ఈ నిర్మాణం పై జీవీఎంసీ కమిషనర్ దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కమిషనర్ను డిమాండ్ చేస్తున్నారు కథనం కొనసాగింపు ఉంది.

# నేడు జీవీఎంసీలో పీజీఆర్ఎస్





**విశాఖపట్నం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమం" సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించనున్నట్టు మేయర్ పీలా శ్రీనివాసరావు, కమిషనర్ కేతన్ గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు, హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

# విద్యార్థులకు బస్ పాసులు వితరణ



**విశాఖపట్నం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** ఈరోజు రూ. 15000/- సొంత నిధులతో ఎం వి పీ కాలనీ సెక్టార్ 4 లో గల ఎస్ సి బాలుర వసతి గృహంలో పిల్లలకు హాస్టల్ నుంచి స్కూల్ కు వెళడానికి బస్ పాస్సులను తుర్పు ఎమ్మెల్యే వెలగ పూడి రామ కృష్ణ బాబు కుమారుడు వెలగపూడి ప్రతాప్ అందజేశారు. ప్రతాప్‌కి హాస్టల్ మాట్రిన్, విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో భూలోక మాత పుట్ట వద్ద పూజలు



**పద్మనాభం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో కృష్ణాపురం గ్రామ సమీపంలో గల మామిడి తోటలో ఉన్న భూలోక మాత పుట్ట వద్ద గ్రామస్తులు ఆదివారం ఉదయం అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గడచిన కొన్నేళ్లుగా వస్తున్న ఆనవాయితీ ప్రకారము కార్తీక మాసం పురస్కరించుకొని ఈ ప్రాంతంలో ప్రతి ఏటా భూలోక మాత పుట్ట వద్ద గ్రామస్తులందరూ కార్తీక మాసము ఆచరిస్తున్న భక్తులు, అయ్యప్ప, భవానీ మాలలు వేసిన వారు సామూహికంగా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం ఈ సందర్భంగా గ్రామస్తుల సహాయ సహకారాలతో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 2000 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించి కార్తీక వనభోజనం మాదిరిగానే సహ పంక్తి భోజనాలు సేవించి గ్రామస్తులందరూ పిల్లాపాపలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంఅధ్యక్షులు మొకర అప్పలనాయుడు( అన్నమయ్య), కృష్ణాపురం ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మీ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు సుంకర పై డి నాయుడు, మొకర శ్రీనివాసరావు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.




# పిజిఆర్ఎస్ అర్జీలను మీ కోసం వెబ్ సైట్ లో కూడ నమోదు చేయవచ్చు

– నేడు కలెక్టరేట్ లో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం

: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 02, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్ ద్వారా నమోదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. గత పి జి ఆర్ ఎస్ లో సమర్పించిన అర్జీల సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు . ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో అన్ని మండల, డివిజన్ స్థాయి కార్యాలయాల్లో సోమవారం పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు. అర్జీదారులు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ ద్వారా అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, దానికి సంబంధించి సమాచారం తెలుసుకొనుటకు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.

## స్పీకర్ అయ్యన్నపాత్రుడుని కలిసిన బుక్ ఫెస్టివల్ సొసైటీ ప్రతినిధులు

– అనకాపల్లి పుస్తక మహోత్సవానికి ఆహ్వానం



**నర్సీపట్నం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ను స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో ఆదివారం విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనకాపల్లిలో నిర్వహించనున్న 'పుస్తక మహోత్సవం' వివరాలను వారు స్పీకర్‌కు వివరించారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో పుస్తక పఠన సంప్రదాయాన్ని తిరిగి ప్రోత్సహించేందుకు తలపెట్టిన ఈ కార్యక్రమానికి తమ ఆశీస్సులు, పూర్తి ప్రోత్సాహం అందించాలని ప్రతినిధి బృందం స్పీకర్ ని కోరారు. అనంతరం, అనకాపల్లి పుస్తక మహోత్సవానికి సంబంధించిన పోస్టర్‌ను స్పీకర్ ఆవిష్కరణ చేశారు. ఈ పుస్తక మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని వారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షులు కె. లక్ష్మయ్య, జేవీవీ రాష్ట్ర కమిటీ సభ్యుడు త్రిమూర్తులు రెడ్డి, జేవీవీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వర్మ, వీబీఎఫ్ఎస్ కోఆర్డినేటర్ ఉదయ్ కిరణ్ తదితరులు ఉన్నారు.

## కార్మికులకు కరువు భత్యం పెంచాలని సి ఐ టి యు నిరాశన




**అచ్యుతాపురం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** రాంబిల్లి మండలంలో, సిఐటియు ఆధ్వర్యంలో 72 రంగాల్లో పనిచేస్తున్న పారిశ్రామిక కార్మికులకు, ప్రతి ఆరు నెలలకు కరువు భత్యం ఎంత పెంచాలని ప్రభుత్వం విడుదల చేసేదని, అటువంటిది ఈసారి కుటమి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా పెంచకుండా, 50 లక్షల మంది కార్మికులకు అన్యాయం చేస్తుందని సిఐటియు జిల్లా కార్యదర్శి జి దేవుడు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కరువు బత్యం పెంచడంలో ప్రభుత్వానికి ఎటువంటి భారం ఉండకపోయినా, కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం, ప్రభుత్వం కార్మికుల మీద కరువు బచ్చం పెంచకుండా వారికి లాభం చేకూర్చేందుకు నెలకు ప్రతి కార్మికుడికి ఎనిమిది వందల రూపాయలు నష్టపోతారని, ఈ మేరకు కంపెనీ యజమానులకు లాభం చేకూరుతుందని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్నప్పటికీ, ఇతర వినియోగ వస్తువుల ధరలు పెరుగుతున్నప్పటికీ, విద్యా వైద్య ఖర్చులు పెరుగుతున్నప్పటికీ, కార్మికులకు కనీసం ఐదు సంవత్సరాలకు ఒకసారి, కనీస వేతనాలు పెంచకుండా అన్యాయం చేయడమే కాక, కరువు బత్యం కూడా పెంచకుండా అన్యాయం చేయడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచన చేసి, కార్మికులకు కరువు భత్యం వెంటనే పెంచాలని, లేనిచో కార్మికుల ప్రతిఘటన ఈ ప్రభుత్వానికి తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కార్మికులు, శ్రీను, రమణ, నాగేష్, శివ, చిన్న, శంకర్రావు, నూకరాజు, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నదికి పడ్డ గండి పనులను పరిశీలించిన

: ఎమ్మెల్యే సుందర్పు విజయకుమార్



**అచ్యుతాపురం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం రజాల వద్ద ఇటీవలే సంబవించిన తుఫాను కారణంగా శారదానదికి పడ్డ గండి పూడ్చే పనులను పరిశీలించిన నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ సుందరపు విజయ్ కుమార్ ఈ సందర్భంగా గండిని పూడ్చే పనులను పరిశీలించి, ఎమ్మెల్యే గారు అధికారులు పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సుమారు 50శాతం పనులు పూర్తయినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గండి పూడిక పనులలో నాణ్యత పాటిస్తూ,త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సిపిఎం కమిటీ సమావేశం




**అచ్యుతాపురం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండల సిపిఎం కమిటీ సమావేశం సందర్భంగా మండలంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శంకర్ రావు డిమాండ్ చేశారు. అచ్యుతాపురం మండల కేంద్రంలో రోడ్డు పనులు వలన నిత్యం ట్రాఫిక్ తో కార్మికులు, ఉద్యోగులు ,విద్యార్థులు, మహిళలు తీవ్ర బంధువులు పడుతున్నారని ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ ను సరిచేయాలని ,తుఫాన్ కారణంగా అచ్యుతాపురం మండలంలో వెదురువాడ ,ఎస్ ఈ జెడ్ కాలనీ లో భారీ వాహనాలు వెళ్ళటం వలన రోడ్లన్నీ ధ్వంసం అయ్యాయి అప్పన్నపాలెం నుండి బంగారయ్యపాలెం మీదుగా చీములపల్లి కి వెళ్లే రోడ్డు నిర్మాణం చేయాలని పూడిమడక గ్రామంలో తుఫాను బాధితులకు ఇచ్చే బియ్యం నిత్యవసర వస్తువులు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని ,అంటు వ్యాధులు ప్రబలకుండా అన్ని గ్రామాల్లో మంచినీళ్ల ట్యాంకులు శుభ్రం చేసి క్లోరినేషన్ చేయించి విధుల్లో స్ప్రేయింగ్ చేయించాలని, మోసయ్య పేట, అచ్యుతాపురం లో డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని కోరారు. సీనియర్ నాయకులు కర్రి అప్పారావు అధ్యక్షతన సమావేశంలో అచ్యుతాపురం సిపిఎం కన్వీనర్ ఆర్ రాము, పూడిమడక కార్యదర్శి చేపల తాతయ్య ,తిమ్మరాజుపేట కార్యదర్శి సరగడం రామ్ నాయుడు ,హరిపాలెం కార్యదర్శి బొడ్డేడ రామ్ కుమార్, అచ్యుతాపురం కార్యదర్శి కుంద్రాపుసోమునాయుడు, సీనియర్ నాయకులు బుద్ధారంగారావు ,కనుమునాయుడు ,ఆర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

– 10 మద్యం క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం

– కోడి పందాల నిర్వహణపై దాడి

– ఇద్దరు వ్యక్తులు, 1100 నగదు, రెండు కోళ్లు స్వాధీనం

**అనకాపల్లి, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** మండలంలోని మాకవరం గ్రామ శివారు ప్రాంతంలో ఆదివారం అక్రమంగా మద్యం తరలిస్తున్న తర్రా అప్పలరాజు అను వ్యక్తిని అదుపులోకి తీసుకొని 10 మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవికుమార్ తెలిపారు. అలాగే వెంకుపాలెం గ్రామంలో కోడి పందాలు నిర్వహిస్తున్న బూడిద సాయి, బండి పరదేశినాయుడు అను ఇద్దరు వ్యక్తులను పదకొండు వందల రూపాయల నగదు, రెండు కోళ్లను అదుపులోకి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## బిప్రజా వైద్యం- ప్రజల హక్కు



**మునగపాక, నవంబర్ 3, మేజర్‌న్యూస్:** మండలంలోని రాజుపేట, నారాయుడుపాలెం గ్రామంలో ఆదివారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి కోటి సంతకాలు ప్రజా ఉద్యమం నిర్వహించారు మాజీ ముఖ్య మంత్రి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు క్లస్టర్ ఇంచార్జ్ షేక్ ఇస్మాయిల్ అధ్యక్షతన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ మాట్లాడారు, అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్ఆర్సిపి కార్యకర్తలను పరామర్శించిన బొడ్డేడ ప్రసాద్ రాజుపేట గ్రామానికి చెందిన కుప్పిలి అయ్యప్ప మరియు నారాయుడుపాలెం గ్రామానికి చెందిన యల్లపు సంజీవరావు ఇంటికి వెళ్లి పరామర్శించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ ఈ కార్యక్రమంలో కాకరాపల్లి ఎంపీటీసీ ఇల్లానాగేశ్వరరావు, నారాయుడుపాలెం సర్పంచ్ కారుకొండ రాజు గారు,మాజీ సర్పంచ్ చందనాటి శ్రీను,మరియు రాజుపేట గ్రామశాఖ అధ్యక్షులు బోన రాము,కర్రి అప్పారావు,కర్రి రాము,దళాయి రెడ్డి, అప్పారావు, కర్రి పైడిరాజు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయాల వద్ద బందోబస్తు

: ఎస్సై శ్రీనివాస్

**రావికమతం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** స్టేషన్ పరిధిలో శివాలయాల వద్ద సోమవారం బందోబస్తు నిర్వహించనున్నామని కొత్తకోట ఎస్సై శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. కాశీబుగ్గలో చోటు చేసుకున్న తొక్కిసలాట సంఘటనలు పునరావృత్తం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారన్నారు కార్తిక సోమవారం నాడు భారీ సంఖ్యలో మహిళలు ఆలయాలకు వచ్చే అవకాశం ఉన్నందున కొత్తకోట, కళ్యాణపు లోవ శివాలయాల వద్ద ముందస్తు జాగ్రత్త చర్యగా బందోబస్తు ఏర్పాటు చేయనున్నామన్నారు.






## సీఎం సహాయనిధి పేదలకు అభయహస్తం

- ఎమ్మెల్యే నిమ్మక



**పాలకొండ, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** పాలకొండ మండలంకి చెందిన లబ్ధిదారులకు అనారోగ్య కారణముగా, అత్యవసరంగా జరిగిన వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి “”సీఎం రిలీఫ్ ఫండ్”” నుండి వచ్చిన చెక్కును లబ్ధిదారులకు పాలకొండ నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో లబ్దిదారులకు ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ అందజేశారు. మండలం అంపిలి గ్రామానికి చెందిన చింత దుర్గ రావు కి రూ.1,38,427/- రూపాయల విలువ గల చెక్కును అందజేశారు. అలాగే మండలం ఆర్.బి.ఆర్ పేట గ్రామానికి చెందిన తాడేల గోవిందరావు కి రూ.46,084/- రూపాయల విలువ గల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమం లో కూటమి నాయుకులు జాడ శ్రీధర్, కర్నెన అప్పలనాయుడు, గర్భన సత్తిబాబు, బొమ్మాలి సుధా తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద కాపు వీధిలో ఎర్రన్నాయుడు వర్ధంతి



**పాలకొండ, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** మాజీ కేంద్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ నాయకుడు స్వర్గీయ కింజరాపు ఎర్రంనాయుడు 13వ వర్ధంతి సందర్భంగా ఆదివారం పాలకొండలో ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ పాలకొండ నియోజకవర్గ ఇన్చార్జి పడాల భూదేవి ఆదేశాల మేరకు, టీడీపీ మాజీ టౌన్ పార్టీ అధ్యక్షుడు గుమ్మడి సింహాద్రి అధ్వర్యంలో స్థానిక పెద్దకాపు వీధిలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎర్రన్నాయుడు సేవలను వారు గుర్తు చేసుకున్నారు. కాశీబుగ్గ తొక్కిసలాట మృతులకు మౌనం కార్యక్రమం ముగిసిన అనంతరం, శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో శనివారం ఏకాదశి సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై నేతలు విచారం వ్యక్తం చేశారు.ఈ దుర్ఘటనలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## నేడు ఎంపీడీవో కార్యాలయంలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం

- ఎంపీడీవో జి పైడితల్లి వెల్లడి
- ప్రజలు తమ సమస్యలపై వినతులు అందజేయాలి
- త్వరితగతిన సమస్యలు పరిష్కారానికి చర్యలు



**గరుగుబిల్లి, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలు పరిష్కారం నిమిత్తం మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమ మును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రతి సోమవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమ మును నిర్వహించడం జరుగుతుందన్నా రు.ఈ మేరకు ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోరు తూ అర్జీలను అందజే యాలని తెలిపారు ప్రజల సమస్యలు తెలియజేసిన సమస్య లను ఆయా శాఖలకు సంబంధి ంచిన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిం చేందుకు తగు చర్యలు చేపట్టను న్నామని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు.

## చెరువు గర్భంలో అక్రమ నిర్మాణాలపై సమగ్ర దర్యాప్తు చేయాలి

- సీపీఎం డిమాండ్

**పాలకొండ, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** నగర పంచాయతీ పరిధిలో పీతల బంధ సహా ఇతర చెరువుల ఆక్రమణలపై సమగ్ర దర్యాప్తు జరిపించి, శ్వేత పత్రం విడుదల చేయాలని సీపీఎం (కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా-మార్క్సిస్ట్) డిమాండ్ చేసింది. నగర పంచాయతీ పరిధిలోని నాగవంశం వీధిలో సర్వే నెంబరు 22 ఏలో 93 సెంట్లు ఉన్న పీతల బంధ చెరువు ఆక్రమణకు గురైందంటూ వార్తలు రావడంతో, ఆదివారం సీపీఎం ప్రతినిధి బృందం ఆ ప్రాంతాన్ని పరిశీలించింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు డి. రమణారావు మాట్లాడుతూ... నాగవంశం



వీధిలోని పీతల బంధతో పాటు, పాలకొండ నగర పంచాయతీ పరిధిలోని వడమ, ఎన్.కె. రాజపురం వంటి ప్రాంతాల్లో ఉన్న చెరువులపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.

## అంబేద్కర్ రాజ్యాంగ పాలన కోసం చంద్రబాబు ఆరాటం

- పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర - స్వచ్ఛ్ ఆంధ్ర డైరెక్టర్ బొమ్మి నాయిని లక్ష్మణరావు
- బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గొట్టాపు వెంకట్ నాయుడు - రూ. మూడు కోట్ల పదిలక్షలతో నిర్మించతల పెట్టిన పులిగుమ్మి మీదుగా బందలుప్పి తారు రోడ్డుకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర శంకుస్థాపన



**పార్వతీపురం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** ప్రజాస్వామ్యానికి అత్యధిక విలువలనిచ్చి, ప్రాధాన్యతచ్చి, దాన్ని రక్షిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంబేద్కర్ రాజ్యాంగం లోని అంశాలను అమలు చేస్తూ పాలన సాగిస్తున్నారని పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. పార్వతీపురం మండలంలోని పులిగుమ్మి మీదుగా బంధలుప్పి రోడ్డు పనులకు నాబార్డు కింద మంజూరైన రూ. 3.10 కోట్ల తో చేపట్టాల్సిన తారు రోడ్డు పనులకు ఆదివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. జిల్లాకు నాలుగు తారురోడ్లు మంజూరు కాగా అందులో రెండు రోడ్లకు రూ. 7.5కోట్ల నిధులు మంజూరు చేయించి పార్వతీపురం మండలానికి ఈ రెండు రోడ్లు కేటాయించామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన రెండో రోజు నుంచే అభివృద్ధి, సంక్షేమ పథకాల వైపు అడుగులు వేశారన్నారు దీన్ని ఓర్వలేని వైకాపా నాయకులు రోడ్లపైకి వచ్చి ఫేక్ ప్రచారాలు చేస్తున్నారన్నారు. దొంగే దొంగ దొంగ అని అరుస్తున్నారని, వారిరాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి ఎన్నో తప్పుడు ప్రసంగాలిస్తున్నారన్నారు. తెలుగు వాడు బాగుండాలి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలి, ప్రపంచంలో తెలుగువాడు ముందుండాలనే సంకల్పంతోనే చంద్రబాబు నాయుడు అహర్నిశలు ఆలోచన చేస్తున్నారన్నారు. వైసిపి నాయకులతో ప్రజలకు పనిలేదని, జగన్మోహన్ రెడ్డి పిచ్చి పాలనపై ప్రజలు విసుగు చెందిన రాష్ట్ర ప్రజ లు జగన్ అవసరం లేదనే భావించి కూటమి ప్రభు త్వానికి పట్టం కట్టారన్నారు. చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేని వైసీపీ నాయకులు శవ రాజకీయాలు చేస్తూ ప్రజలకు తప్పుడు సందేశాన్ని అందజేస్తున్నారన్నారు. వీటిని ప్రజలు కార్యకర్తలు తిప్పి కొట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో చేరువలో ఉన్నాయన్నారు. వీటిపై ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజలకు కావలసిన అన్ని వనరులు ఈ ప్రభుత్వ హయాంలో అందుబాటులో ఉన్నాయన్నారు. విశాఖపట్నం ప్రాంతాన్ని పరిశ్రమల హబ్ గా మార్పిడి చేసి అన్ని రాష్ట్రాల్లోని, దేశాల్లోని ఉద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇతర దేశస్తులతో విశాఖ లో పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకొన్నారన్నారు. రాష్ట్ర ప్రజలు సహకరిస్తే విశాఖపట్నంను ప్రధాన కేంద్రంగా చేసి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రిలే దీక్షలు జయప్రదం

- సంఘీభావం తెలిపిన రాజకీయ పార్టీలు, వర్తక,వ్యాపార,ఉద్యోగ, మాజీ సైనికులు,ప్రజాసంఘాలు

**పాలకొండ, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** మూడో రోజు నిరాహార దీక్షలో మద్దతు తెలిపిన జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ మాట్లాడుతూ జిల్లాల విభజనలో జరిగిన జిల్లాల విభజనలో జరిగిన ప్రజలను చూస్తున్న అసంతృప్తినే రాష్ట్ర కూటమి ప్రభుత్వం పరిష్కారం చూపడం కోసం ఏడుగురు మంత్రులతో కూడిన ఉప సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. పాలకొండ ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్ళమని,ఇప్పటికే ఈ అంశం ప్రభుత్వం దృష్టిలో ఉందని ఆయన సభకు తెలిపారు. పాలకొండ ప్రాంత ప్రజల బాధలకు పరిష్కారం పాలకొండను జిల్లా చేయాలని లేదా శ్రీకాకుళం జిల్లాలో కలపాలని అడుగుతున్న డిమాండ్ న్యాయబద్ధమని ఆయన అన్నారు.



### సుడా చైర్మన్‌కు వినతిపత్రం అందించిన సాధన సమితి.

సుడా చైర్మన్ కొరికానా రవికుమార్ కు పాలకొండ జిల్లా సాధన సమితి ప్రతినిధి వర్గం విజ్ఞాపన పత్రాన్ని అందించిగా వాడు సానుకూలంగా స్పందించారు. మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. జిల్లాల విభజన సమస్యపై ప్రభుత్వం ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాల పునర్ విభజనలో పాలకొండ పాత రెవెన్యూ డివిజన్ కు జరిగిన అన్యాయంపై జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు విజయవంతంగా అన్ని వర్గాల సంపూర్ణ సాహసహకారాలతో నేటితో ముగిసాయి. దీక్షలకు మద్దతుగా విశాలాంధ్ర ఉత్తరాంధ్ర మేనేజర్ సనపల నరసింహులు మద్దతు తెలిపారు. పాలకొండ పట్టణంలో గల ఉద్యోగ,ఉపాధ్యాయ రిటైర్డ్ ఆర్మీ సైనికుల సంఘం,పాలకొండ మెడికల్ షాపుల సంఘం,బట్టల వ్యాపార సంఘం,రజక సంఘం నాయకులు ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై మద్దతు తెలిపారు. సాధన సమితి పెద్దలు వెలమల మన్మధరావు వైఎస్ఆర్సిపి(పట్టణ అధ్యక్షులు) బాసూరు కాంతారావు వార్డ్ కౌన్సిలర్,రుంకు రామకృష్ణ, తుమ్మగుంట శంకర్రావు,వెన్నపు వెంకటరమణ,అడప బాబ్జి,కడగల వెంకటరమణ, గుమ్మడి సింహాద్రి,శాసపు సర్వారావ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వల్లూరు సత్య నారాయణ,ఈశ్వరరావు, సాధన సమితి ట్రెజరర్ సబ్బ నానాజీ, వండన కూర్మారావు(జిల్లా కార్యదర్శి),బీసీ నాయుడు,బాలరాజు,అనేక వర్గాలకు చెందిన పెద్దలు దీక్షలకు వచ్చి మద్దతు తెలిపారు.

### రేపే భారీ ర్యాలీ - సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జయప్రదం చేయండి.

శ్రీ కోట దుర్గ అమ్మవారి ఆలయం నుండి పాలకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ఉదయం 10 గంటలకు భారీ ర్యాలీ ప్రారంభమవుతుందని కావున జయప్రదం చేయాలని సాధన సమితి గౌరవ అధ్యక్షులు కనపాక చౌదరి నాయుడు,బుడితి అప్పలనాయుడులు విజ్ఞప్తి చేశారు.

# బికాశీబుగ్గ దేవాలయ ఘటన బాధాకరం



**అరకులోయ, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా,కాశీబుగ్గలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసిలాట ఘటనలో భక్తులు దుర్మరణం చెందడం పట్ల వారికి సానుభూతి వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు సంపూర్ణ శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గిరిజనులు కొవ్వొత్తుల ర్యాలీ ఆదివారం రాత్రి నిర్వహించారు. అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం నేతృత్వంలో కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి ప్రధాన రహదారి మీదుగా స్థానిక నాలుగు రోడ్ల కూడలి వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి మృతుల ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతునికి వేడుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం మాట్లాడుతూ బివెంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు, నష్టపోయిన కుటుంబాలకు సంఘీభావంగా శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించామన్నారు. ఆలయంలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడం వల్లే భక్తుల మధ్య తొక్కిసలాట సంఘటనలు చోటు చేసుకున్నట్టు తెలుస్తోందని ఆయన చెప్పారు. తిరుపతి, సింహాచలం దేవస్థానాల్లో జరిగిన సంఘటన తర్వాత కూడా ఆలయాల్లో తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం విచారకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వం మేల్కొని భవిష్యత్తులో మరే దేవాలయాల్లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వాబి. రామ్మూర్తి,బస్కీ గ్రామ పంచాయతీ సర్పంచ్ పాడి. రమేష్, వైయస్సార్సీపి నాయకులు కమ్మిడి. అశోక్, పల్టాసింగి. విజయ్ కుమార్, గెడ్డం. నరసింగరావు, శెట్టి. అప్పాలు,బాలరాజు, గుంజెడి. ప్రసాద్, కామేష్, ఎల్బీ. కిరణ్ కుమార్, బంగురు. శాంతి, శేఖర్, పంచాడి. తిరుపతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చోడవరం ప్రెస్ క్లబ్ ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యుల ఔదార్యం



**అనకాపల్లి, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** తన తోటి మిత్రుడు, సీనియర్ పాత్రికేయులు చీడికాడ మండలానికి చెందిన నీలగిరి వార్త రిపోర్టర్ కుమార్ భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని సాటి మిత్రునికి తమ వంతు సహాయంగా తోడ్పాటు అందించాలనే కృత నిశ్చయంతో చోడవరం ఫెడరేషన్ ప్రతినిధులు తమ సొంత నిధులతో ఆర్థిక సహాయం అందించారు. అనకాపల్లి జిల్లా యూనియన్ జిల్లా అధ్యక్షులు భీమరశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా 11 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వై.నాగు, ప్రెస్ క్లబ్ లీడర్స్ శరగడం రాజు, ఉండా తాతారావుతోపాటు యూనియన్ సభ్యులు కొత్తూరు వాసు, కోన తలుపుల నాయుడు, సానబోయిన గోవిందా, కరక అప్పలనాయుడు, అల్లం గోవిందా, అయితే గంగరాజు, మీసాల మోహన్, వియ్యపు గోవింద, కిల్లి నాగరాజు, అజయ్ ప్రసాద్, కె ఎం నాయుడు, రవి, కళ్యాణ్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# రామును ఆదర్శంగా తీసుకోవాలి

## - నవోదయ ప్రిన్సిపల్ చంద్రశేఖర్ పట్నాయక్

**రావికమతం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** కుమార్తె పుట్టినరోజు న ఆడంబరాలకు పోకుండా నిరుపేదలకు సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన చుక్కా రామును ఆదర్శంగా తీసుకోవాలని స్థానిక నవోదయ పాఠశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ పట్నాయక్ పిలుపునిచ్చారు ఈ పాఠశాలలో చదువుతున్న రాము కుమార్తె రాణి పుట్టినరోజు ఆదివారం నాడు ఒక్కొక్కరికి 1500 రూపాయలు విలువచేసే బియ్యం పప్పు నూనె తదితర నిత్యవసర సరుకులను ఇరువురు వృద్ధులు ఎం సింహాచలం ఎల్ రమణమ్మ లకు ప్రిన్సిపల్ చేతుల మీదుగా అందచేసేరు.



# తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం సమావేశం

## - వైస్సార్ పార్టీ శవా రాజకీయాలు చేస్తుంది

## : ప్రగాఢ నాగేశ్వరావు



**అచ్చుతాపురం, నవంబర్ 2, మేజరున్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గంలో ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ పార్లమెంట్ సభ్యులు శ్రీ పప్పల చలపతిరావు మరియు రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వర రావు మాట్లాడుతూ కాశీ బుగ్గలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట నిజంగా దురదృష్టకరమని, దేవుడి దర్శనం కోసం వచ్చిన భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర బాధాకరమైన విషయం అని , ఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం తక్షనం స్పందించి, క్షతగాత్రలను ఆసుపత్రికి తరలించి, క్యూలైన్లను క్రమబద్ధీకరించిందని, రెవెన్యూ సిబ్బంది, ఎన్డిఆర్ఎఫ్, మంత్రులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో సహాయక చర్యలు చేపట్టారని, ప్రమాదం జరిగిన గుడి పూర్తిగా ప్రైవేట్ నిర్వహణలో నడుస్తుందని, ఆలయం ప్రభుత్వ ఆధీనంలో కానీ, దేవాలయ ఆధీనంలో కానీ లేదని, కార్యక్రమానికి సంబంధించి నిర్వాహకులు ప్రభుత్వానికి ఎటువంటి సమాచారం కూడా ఇవ్వలేదని, అనుకోకుండా జరిగిన ఈ సంఘటన తో ప్రభుత్వానికి సంబంధం ఏంటని, సమయం, సందర్భం, విషయం తెలుసుకోకుండా, తొక్కిసలాటలో భక్తులు చనిపోగానే వైసిపి పార్టీ శవరాజ్యం మొదలుపెట్టిందని, ఈ విషయంలో అందరూ బాధాకరంగా ఉంటే, కనీసం మనిషికి ఉండవలసిన లక్షణాలు ఒకటే కూడా ఈ వైసీపీ పార్టీలో ఉన్న నాయకులకు లేదా అని, ఈ టెంపుల్ కమిటీ సభ్యులు పోలీస్ వారికి ప్రొటెక్షన్ ఇవ్వాలని లెటర్ పెట్టుకుని ఆ తర్వాత కూడా పట్టించుకోకపోతే అప్పుడు ప్రభుత్వాన్ని నిందించాలి కానీ, ప్రభుత్వం తప్పు లేకుండా జరిగే ప్రమాదాలకు కూడా వైసిపి నాయకులు శవ రాజకీయాలు చేస్తున్నారని, తుఫాన్ లో ఎవరో చనిపోలేదని విధంగా శవ రాజకీయాలు చేస్తున్నారని, వైసిపి డిఎన్ఏ లోనే శవరాజకీయాలు ఉన్నాయని, ఇటువంటి శవ రాజకీయాలకు దూరంగా ఉండి చేస్తున్న మంచి కార్యక్రమాలను జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గొర్లే నానాజీ, ఆడారి ఆదిమూర్తి, రాజాన సూర్య నాగేశ్వరరావు, ప్రశ్నించార్జ్ బోద్ధపు శ్రీనివాసరావు, కౌన్సిలర్ మధ్య రామకృష్ణ,వార్డు అధ్యక్షులు గొర్లి బాబురావు, సేనాపతి తులసీరామ్, భీమిని సత్యనారాయణ, రాజా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జూనియర్ కబాడి

## - పోటీలకు బాలబాలికల జట్లు ఎంపిక



**అనకాపల్లి, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని కర్నూలు జిల్లా మంత్రాలయంలో జరిగే సబ్ జూనియర్ బాలబాలికల పోటీలకు అనకాపల్లి కబడ్డీ జట్ల ఎంపిక తుమ్మపాల క్రీడా మండలి మైదానంలో ఆదివారం మధ్యాహ్నం నిర్వహించారు. ఈ ఎంపిక కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా నలుమూలల నుండి 100 మంది బాలురు, 60 మంది బాలికలు పాల్గొన్నారు. ఈ ఎంపికలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 14 మంది బాలురు, బాలికలను జిల్లా జట్టుకు సెలక్షన్ కమిటీ సభ్యులు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబాడీ అసోసియేషన్ కార్యదర్శి దాడి శ్యాంప్రసాద్, అసోసియేషన్ ట్రెజరర్ మహారాజ్, వ్యాయామ ఉపాధ్యాయులు పీలా వీరు నాయుడు. నూకరాజు, గాలి రాజు, క్రీడా మండల సభ్యులు నీలకంఠం, పీడీ బి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల నూతన భవంతులకు శంకుస్థాపన చేసిన ఎం వి వి ప్రసాద్



**కొయ్యూరు, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** మండలం లో పీమాకవరం అంగన్వాడి కేంద్రం బిల్డింగ్ 12 లక్షలు రూపాయల తో మరియు బట్టబనుకుల పంచాయతీ బిల్డింగ్ 32 లక్షలు తో మంజూరైన వాటిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జి సి సి మాజీ చైర్మన్ ఎం వి వి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే గిరిజన ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజన ప్రాంతాలును అభివృద్ధి పథంలో తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో మారుమూల గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, తాగునీరు, పంచాయతీలకు నిధులను కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో పి మాకవరం సర్పంచ్ నూకాలమ్మ, బట్టపనుకుల సర్పంచ్ బాలకృష్ణ , తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చంద్రరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు, మాజీ మండల అధ్యక్షులు లోత భీమరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉండా నాగేశ్వరావు, పొత్తూరు దేవుడు పాల్గొన్నారు.

# ఇండియా సౌత్ ఆఫ్రికా మహిళా క్రికెట్ మ్యాచ్ ను ప్రత్యేకంగా లైవ్ వేయించిన

## - ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రగడ నాగేశ్వరరావు

**అచ్చుతాపురం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇండియా వర్సెస్ సౌతాఫ్రికా మహిళ ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ప్రత్యేక స్క్రీన్ ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ



తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పట్టణ అధ్యక్షులు గొర్లి నానాజీ, క్లస్టర్ ఇంచార్జ్ బొద్దపు శ్రీనివాసరావు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, దాడి రమేష్,వార్డు అధ్యక్షులు గొర్లి బాబురావు,సేనాపతి తులసి రాం,భీముని సత్యనారాయణ, ఎంపీటీసీ మెరుగు అప్పలనాయుడు,రాజా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవరం గ్రామంలో గౌరీపరమేశ్వర స్వామి ఊరేగింపు

– కోలాటం సంబరాలు ఘనంగా



**అచ్చుతాపురం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం ఎర్రవరం గ్రామంలో గౌరీపరమేశ్వర స్వామి ఊరేగింపును పురస్కరించుకుని గ్రామ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కోలాటం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో పాల్గొని, భజనలు, నృత్యాలతో ఊరంతా ఉత్సాహ వాతావరణం నెలకొంది. మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో కోలాటం ఆడుతూ పండుగ శోభను పెంచారు. యువత, చిన్నారులు కూడా ఉత్సాహంగా పాల్గొని వేడుకను మరింత రంగులమయంగా మార్చారు. గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు మాట్లాడుతూ ౹ ప్రతి సంవత్సరం ఈ వేడుకను సంప్రదాయబద్ధంగా నిర్వహించడం పట్ల గర్వంగా ఉందని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా జరగడానికి సహకరించిన గ్రామస్థులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా భగిరీద అమ్మవారి నెల పండుగ



అచ్చుతాపురం నవంబర్ 2 మేజరు న్యూస్..అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలం హెచ్.అందలాపల్లి గ్రామ కొండపై వెలసిన భగీరథి అమ్మవారి నెల పండుగ విజయోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తివాతావరణంలో 101 పైగా భక్తులు ఘటములతో ఊరేగింపుగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ భగీరథి భవాని కోలాట మండలి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. అనంతరం జరిగిన అన్నప్రసాదం కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పండుగ విజయవంతం కావడంలో సహకరించిన దాతలందరికీ గ్రామ ఉత్సవ కమిటీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# గీత కార్మికులు నూతనంగా ఏర్పాటుచేసిన కమ్యూనిటీ హాల్లోసంగం సభ్యులు సమావేశం



**అచ్చుతాపురం, నవంబర్ 2, మేజరున్యూస్:** సెజ్ కోలనీ దిబ్బపాలెం పంచాయతీలో శ్రీ దుర్గాలమ్మలమ్మ గీత కార్మికుల నాయకులు సభ్యులు, కొత్తగా గీత కార్మికులకు కేటాయించిన కమ్యూనిటీ హాలులో మీటింగ్ ఏర్పాటు చెయ్యడం జరిగింది అధ్యక్షులు వెంకటరమణ మాట్లాడుతూ నేను కులం కోసమే పని చేస్తాను పార్టీలు చూడను, పార్టీలు గురించి మాట్లాడే వారిని పట్టించుకోను,మన కులస్తులు ఏ పార్టీలో ఉన్నా సరే మన కులస్థులు సమస్యలు తీర్చేవాడే నిజమైన నాయకుడు అని హితవు పలికారు,మన కులంలోనే ఎంతోమంది చీడ పురుగులు ఉన్నారు, వారిని పట్టించుకోకుండా మన పని మనం చేసుకుని వెళ్ళినపుడే మనం మన వాళ్ళకి న్యాయం చెయ్యగలం, ఈ కార్యక్రమంలో పోలార్పు చిట్టిబాబు, కోరంగి పైడిరాజు, పిట్ట కొండలరావు, బత్తినపాపారావు, గంటాలు, దారబాబు, దొడ్డిరాజు, యాండ్రలోవ, సత్యం, తుట్టాక్రిష్ణ, కోరంగి రాజు, పైడిరాజు, అప్పలరాజు, మరిసాసత్తిబాబు, శ్రీను, లక్ష్మణ మొదలగు వారు పాల్గొన్నారు.

# రామన్నపాలెం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం



**అచ్చుతాపురం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** మండలంలోరామన్నపాలెం గ్రామ పంచాయతీలో కూటమి నాయకులతో కలిసి పింఛను పంపిణి చెయ్యడం జరిగింది మొత్తం 157 పింఛన్లు పంపిణి చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ డ్రీమ్స్ నాయుడు సింగపూర్ రాజు గ్రామ పెద్దలు మరియు పంచాయతీ కార్యదర్శి కరణం నాగేశ్వరరావు ఆశా సరోజినీ పాల్గొన్నారు

# జనసేన పార్టీ ప్రమాద భీమా పథకం చెక్కుల పంపిణీ



**అనకాపల్లి ప్రతినిధి, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** పార్టీలో కార్యకర్తలు నాయకులకు అండగా ఉండేందుకు పలు పథకాలతో పాటు వారి కుటుంబాలకు ఆపత్కాలంలో ఆదుకునేందుకు ప్రవేశపెట్టిన ఇన్సూరెన్స్ పథకము జనసేన పార్టీ లో అకారణంగా మృతి చెందిన కార్యకర్తలు నాయకులు ఎంతగానో ఉపయోగపడుతుందని అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమర శెట్టి రాంకీ అన్నారు. ఆదివారం జనసేన పార్టీ కార్యాలయంలోమాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు అనకాపల్లి నియోజకవర్గం, అనకాపల్లి మండలం, కోడూరు, భూపతిపాలెం గ్రామం లో ప్రమాదవశాత్తు మరణించిన క్రియాశీల కార్యకర్త రాకోటి అర్జున్ రావు కుటుంబానికి ప్రమాద బీమా 5,00,000 రూపాయల చెక్కును రాంకీ అందజేశారు. ప్రమాద బీమా చెక్కును అందుకున్న అర్జున్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈరోజు మా కుటుంబ సభ్యులు లేని లోటు, కుటుంబ సభ్యుడిగా మరియు కుటుంబాలకు అండగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీరుస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డుకి ఇరువైపులా ఉన్న తుప్పలు తొలగింపు



దేవరాపల్లి, నవంబర్ 2, మేజర్ న్యూస్ : మండలంలోని ఏ. కొత్తపల్లి గ్రామపంచాయతీ శివారు అచ్చియ్యపాలెం గ్రామంలో గ్రామస్తుల శ్రమదానంతో రోడ్డుకి ఇరువైపులా ఉన్న తుప్పలను తొలగించారు. స్థానిక సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ సహకారంతో నల్లబెల్లి క్వారీ ఆర్ అండ్ బి రోడ్డు నుండి అచ్చయ్యపాలెం వరకు ఎప్పటినుంచో పేరుకుపోయి ప్రయాణికులకు వాహనదారులకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పెద్దలు ప్రజలు, అచ్చయ్యపాలెం ఎరుకమాంబ యూత్ శ్రమదానం చేశారు. స్థానిక సర్పంచ్ జోక్యం చేసుకొని గ్రామస్తుల సమాధానంతో రోడ్డు తొలగించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పండూరి సర్వు నాయుడు,, వైఎస్ఆర్సిపి సీనియర్ కార్యకర్త పెద్దాడ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మారేపల్లి లో భారీ అన్న సమారాధన

**దేవరాపల్లి, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** మండలంలోని మారేపల్లి శివారు దొగ్గ వారి కల్లాల వద్ద ఆదివారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక ఏటా చింతాలమ్మ తల్లిని పురష్కరించుకొని కార్తీక మాసం లో వన భోజనాలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలతో కోలాటాలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అన్న సమారాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆవుగడ్డ కన్నతల్లి కోటిపల్లి నాయుడు, ఎంపీటీసీ ఆవుగడ్డ రమాదేవి రామ్మూర్తి నాయుడు, మండల బిజెపి అధ్యక్షురాలు నాయుడమ్మ, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శాఖ గ్రంధాలయంను సందర్శించిన బుక్ ఫెస్టివల్ సొసైటీ నాయకులు




**నర్సీపట్నం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** జయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షులు కె. లక్ష్మయ్య , జేవివి రాష్ట్ర బాధ్యులు త్రిమూర్తుల రెడ్డి గారు, విబిఎఫ్ఎస్ కోఆర్డినేటర్ ఉదయ్ కిరణ్ నేడు నర్సీపట్నం పట్టణంలోని జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉన్న పాఠకులతో మాట్లాడుతూ, నవంబర్ 7 వరకు అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న అనకాపల్లి పుస్తక మహెూత్సవంకు ఆహ్వానించారు. పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ మహెూత్సవంలో వివిధ ప్రచురణకర్తల నుండి అందుబాటులో ఉండే పుస్తకాలు, బాల పాఠకుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి అంశాల గురించి వివరించారు. అంతేకాక, ఈ సందర్శనలో లైబ్రరీ పి. ధామయంతి గారు, రిటైర్డ్ పి.డి. ప్రభాకర్ గారు పాల్గొన్నారు.

# వంతెన నిర్మించి గిరిజనుల కష్టాలు తీర్చాలి..

: సిపిఐ మండల కార్యదర్శి సింహాచలం..



**డుంబ్రిగుడ, నవంబర్ 2, మేజర్ న్యూస్:** కితలాంగి కాజ్వే వద్ద వంతెన నిర్మించి గిరిజనుల కష్టాలు తీర్చాలని సిపిఐ మండల కార్యదర్శి కె. సింహం చలం డిమాండ్ చేశారు.మండలంలోని కితలంగి పంచాయతీ కాజ్వే ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావం వల్ల కోతకు గురవడంతో ఆదివారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది కురుస్తున్న వర్షాలకు ప్రతిసారి కాజ్వే కోతకు గురవుతుందని చెప్పారు. దీంతో ఆయా గ్రామాల గిరిజనులు అనేక ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. వర్షాల కారణంగా కాజ్వే పైనుంచి బీభత్సమైన గడ్డవాగులు పొంగి ప్రవహిస్తుండడం వల్ల గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. అత్యవసరమైనప్పుడు కొన్ని సందర్భాల్లో కాజ్వే పైనుంచి వెళ్తున్న గడ్డల్లో కూడా దాటాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని దీంతో అనేక ప్రమాదాలకు దారితీస్తుందని చెప్పారు. కాజ్వే ఉన్నప్పటికీ కూడా ఉధృతంగా ప్రవహించే గడ్డవాగులతో ఇబ్బంది పడవలసిందేనని చెప్పారు. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి వంతెన నిర్మించి గిరిజనుల కష్టాలు తీర్చాలని ప్రభుత్వానికి అయిన కోరారు.

# ఎర్రన్నకు నివాళులు అర్పించిన రామన్న

శ్రీకాకుళం, నవంబర్ 02, మేజర్‌న్యూస్: దివంగత నేత, కేంద్ర మాజీ మంత్రి, స్వర్గీయ కింజరాపు ఎర్రంనాయుడు 13వ వర్ధంతి సందర్భంగా ఆయన తనయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఘన నివాళులు అర్పించారు. తొలుత శ్రీకాకుళం నగరంలోని ఎనభై అడుగుల రహదారిలో విగ్రహానికి, కోడి రామూర్తి మైదానం సమీపంలోని ప్రజా సదన్ వద్ద గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తదితరులు పాల్గొన్నారు. అక్కడి నుండి నిమ్మాడ చేరుకున్న రామ్మోహన్ నాయుడు.. రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు తో కలసి ఎర్రన్న ఘాట్ కి చేరుకున్నారు. కుటుంబ సభ్యులతో కలసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు బందారు



సత్యనారాయణ, బగ్గు రమణమూర్తి, నేతలు గొతు శ్యామ సుందర శివాజీ, కింజరాపు హరివర ప్రసాద్, కింజరాపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం పార్టీ సాక్షిగా

**- వేర్వేరుగా మూడు చోట్ల ఎర్రన్న వర్ధంతి**

కొత్తూరు, నవంబర్ 02, మేజర్‌న్యూస్: సీనియర్ తెలుగుదేశం నేత మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు పదమూడవ వర్ధంతి కొత్తూరు మండలంలో పార్టీముఖ్య నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండలం లోని మాతల లో తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మాతల జంక్షన్ లో గల ఎర్రం నాయుడు విగ్రహానికి కలమట పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆశయాలు ప్రతిఒక్కకార్యకర్త పాటించి ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడాలని కోరారు. మండల కేంద్రమైన కొత్తూరు లో మండల పరిషత్ నేత, మరియు దేశం నాయకుడు యల్ తులసీ వర ప్రసాదరావు సమక్షంలో ఆయన కార్యాలయం లో యంపిటిసి లు, సర్పంచ్ లు, సీనియర్ కార్యకర్తల మధ్య ఎర్రం నాయుడు వర్ధంతి వేడుకలు నిర్వ హించారు.ఎర్రం నాయుడు చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తులసీ వర ప్రసాదరావు మాట్లాడు తూ క్రమశిక్షణ గల నేతని గ్రామస్థాయి నుండి దేశఅభివృద్ధి కొరకు ఎంతో కృషి చేశారని అన్నారు. యువత ఆయన ఆశయాలు ఎంతో అవసరమని తులసీ వర ప్రసాదరావు అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు కోయిలాపు శ్రీనివాసరావు, పుచ్చ అప్పారావు,నవర ఫాల్గుణరావు,నిమ్మక రామకృష్ణ, లోతుగెడ్డ లక్ష్మీనారాయణ నాయుడు, కోయిలపు శ్రీనివారావు, యంపిటిసి లు వడ్డీ గౌరికుమార్, చీకటి వీర్రాజు,పలువురు నాయకులు పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు ఆగతముడి మాధవరావు ఆధ్వర్యంలో ఎర్రం నాయుడువర్ధంతి వేడుకలు నిర్వహించారు.పార్టీ కార్యాలయం లో స్వర్గీయ ఎర్రం నాయుడు చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు, పార్టీ అభివృద్ధి కి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమం లో కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మాతల గాంధీ, ఆగతముడి మాధవరావు, ఎ అరుణ్ కుమార్, క్లాస్ వన్ కాంట్రాక్టర్ పొగిరి అర్జున, టొంపల తిరుపతిరావు, ముగిది కృష్ణ,కర్లెమ్మ సర్పంచ్ యల్ భగవాన్ దాసు,మాజీ సర్పంచ్ లు బి రమణమూర్తి,వి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.







## మృతుల ఆత్మశాంతి కు కొవ్వొత్తుల ర్యాలీ..



నరసన్నపేట, నవంబర్ 2, మేజర్‌న్యూస్: పలాస - కాశీబుగ్గ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం జరిగిన తొక్కిసలాటలో మృతిచెందిన వారి ఆత్మలకు శాంతి కలగాలని కోరుతూ నరసన్నపేట మండలం ఊర్లాం గ్రామం లో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ఆధ్వర్యం లో ఊర్లాం జంక్షన్ నుంచి వైయస్సార్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆరంగి మురళీధర్ , జెడ్పీటీసీ చింతు రామారావు రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న, మండల అధ్యక్షులు లుకలాపు రవి,నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు, మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్ మండల బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు, రాష్ట్ర రైతు కార్యదర్శి కనపల శేఖర్ రావు,జిల్లా ఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు,మండల పంచాయతీ రాజ్ అధ్యక్షులు యాబాజీ రమేష్,మండల RTI విభాగం అధ్యక్షులు దుల్ల రమణ , వైస్ ఎంపీపీ చింతల వెంకటరమణ , సర్పంచ్లు పోలాకి నరసింహమూర్తి, ఆరంగి శ్రీనివాస్, ఆడంగి సూరి, ఎంపిటిసి నడిమింటి శాంతారావు, మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు,జిల్లా యూత్ కార్యదర్శి పాగోటి గోవింద,బార్ల వేణు , వార్డు సభ్యులు రఘు పాత్రుని బుజ్జి, రాడ నర్సునాయుడు రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి కనపల అరవింద్ మండల యూత్ ఉప అధ్యక్షులు తోట భార్గవ్ , పండే కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## మూలపేట లో ఘనంగా ఎర్రన్న వర్ధంతి వేడుకలు



సంతబొమ్మాళి, నవంబర్ 2, మేజర్‌న్యూస్: మండలం లో మూలపేట గ్రామం లో టీడీపీ సీనియర్ నేత కోట నారాం నాయుడు ఆధ్వర్యంలో కేంద్రం మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్న నాయుడు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఎర్రన్ననా యుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా కోట నారం నాయుడు మాట్లాడుతూ ఎర్రన్న శ్రీకాకుళం జిల్లా రాజకీయాలలో చెరగని ముద్ర వేసుకుని శ్రీకాకుళం జిల్లా అంటే ఎర్రన్న, ఎర్ర నాయుడు అంటే శ్రీకాకుళం జిల్లా అనే విధంగా దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్న నేత కింజరాపు ఎర్రం నాయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి టీడీపీ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు దారపు ఈశ్వర్ రెడ్డి,టీడీపీ నాయకులు సుగ్గు సింహాచలం,మంగి యర్రయ్య, జనసేన నాయకులు గేదల బాలరాజు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎర్రన్నకు సరిలేరు ఎవరు...



నరసన్నపేట, నవంబర్ 2, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలో జుట్టు కళాసీ యూనియన్ ఆవరణంలో, మార్కెట్ వీధిలో, నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ కేంద్ర మంత్రి వర్యులు కీర్తిశేషులు కింజరాపు ఎర్రన్న 13వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి,నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన అనంతరం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఎర్రన్నాయుడు తో ఉన్న పాత సన్నిహిత సంబంధాలు నాయకులు,కార్యకర్తలు,అభిమానులు మధ్య నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శంకరన్న ఇలాకాలో అనధికారిక రేషన్ దుకాణం

**- ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు**

**- రెవెన్యూ అధికారుల వ్యవహారంపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న జనం**

**- ఒప్పంగి 911 రేషన్ డిపో సంఘటన పై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు**

శ్రీకాకుళం, నవంబర్ 2, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం నియోజకవర్గంలో అనధికార రేషన్ డిపోల నిర్వహణతో ప్రజలు విస్తు పోతున్నారు . కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ డిపోలు లేనిచోట్ల రేషన్ డిపోలు ఇవ్వాలని ప్రతిపాదిస్తూ ఒక జీ. వో తీసుకువచ్చింది. ఇది నచ్చని కొంతమంది డీలర్లు కోర్టును ఆశ్రయించి ఆ జీవో అమలకు బ్రేక్ లు వేశారు. రాష్ట్ర మొత్తం మీద ఎక్కడ అమలు కాని ఆ జీవో శ్రీకాకుళం నియోజకవర్గంలోని వప్పంగి రేషన్ డిపో నెంబర్ 911 లో అనధికారికముగా విడదీసి శ్యాంపాలెంలో అనధికార రేషన్ డిపోను అమలు చేసేందుకు రెవెన్యూ అధికారులు ప్రయత్నించడం విడ్డూరంగా అనిపిస్తుంది. గవర్నమెంట్ పాలసీకి వ్యతిరేకంగా ఒప్పంగి పంచాయతీ అనుబంధ గ్రామము శ్యాంపాలెం దీనికి వేదికయింది. అనధికారికముగా గ్రామానికి చెందిన ఒక వ్యక్తి రేషన్ తన ఇంటి దగ్గర వేయించుకొని పంపిణీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. దీనిని గ్రామస్తుల ప్రశ్నించగా సివిల్ సప్లై డి.టి.,ఎమ్మెల్యే శంకర్ తనకు రేషన్ పంపిణీ చేయమన్నారని నిర్వాహకుడు చెప్పడం మరి విడ్డూరం అనిపించింది. దీనిపై వివరణ అడిగేందుకు సివిల్ సప్లై డీ. టీ ను ప్రశ్నించగా అటువంటిదేమీ లేదని ముక్తసరిగా సమాధానం ఇచ్చారు. కానీ శంకరన్న ఇలాకాలో అనధికార డీలర్ షిప్ కొనసాగుతున్న విషయాన్ని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయాన్ని అధికారులకు అడిగేందుకు ఆఫీసుకు వెళ్లగా అందుబాటులో లేరు. చరవాణి ద్వారా ప్రయత్నించినప్పటికీ ఫోను



సమాధానం ఇవ్వకుండా ఉండడం విడ్డూరం. ఏది ఏమైనా ఎమ్మెల్యే శంకరన్న తన మార్కు రాజకీయాలతో నియోజకవర్గంలో కొత్త వరవడిని సృష్టిస్తున్నారని తన అనుచరులకు చేస్తున్న ఈ డీలర్ షిప్ వ్యవహారం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.. ఇదే వరవడి కొనసాగితే మద్యం బెల్ట్ షాపులు మాదిరిగానే రేషన్ డిపోలు కూడా ప్రతి గ్రామంలో వెలిసే అవకాశం ఉంది. అధికారులు పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## శక్తి యాప్ తో అత్యవసర సమయంలో ఆసరా...



**నరసన్నపేట, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం అంపలాం గ్రామంలో మహిళలకు శక్తి యాప్ అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. టీం ఇన్చార్జ్ గిరిధర్ ఆధ్వర్యంలో మహిళా బాలికా సంరక్షణ చట్టాలు, ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలు, ఫేస్బుక్, ట్విట్టర్ వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా జరుగుతున్న మోసాలు పై అవగాహన కల్పించారు. ప్రతి మహిళా తప్పనిసరిగా తమ చరవాణిలో శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని గిరిధర్ విజ్ఞప్తి చేశారు. శక్తి యాప్ లోని టోల్ ఫ్రీ నెంబర్లు అత్యవసర సమయంలో సహాయ అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలతోపాటు గ్రామ పెద్దలు శక్తి టీం సభ్యులు పాల్గొన్నారు.

## మహేంద్రతనయ నదిలో పడి విద్యార్థి మృతి

**పాతపట్నం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని నీలకంఠేశ్వర స్వామి ఆలయ సమీపంలో గల మహేంద్ర తనయ నదిలో ప్రమాదవశాత్తు యువకుడు గల్లంతై మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. ఒడిస్సా పర్లాకిమిడి మాదిక వీధికి చెందిన కె సాయి తేజ (16) అనే విద్యార్థి ఆదివారం ఉదయం నీలకంఠేశ్వర స్వామి ఆలయానికి వస్తూ నదిలో స్నానానికి దిగాడు నీటి ప్రవాహం ఎక్కువగా కావడంతో ప్రమాదవశాత్తు గల్లంతయ్యాడు స్థానికులు దిగి వెలికి తీశారు. అనంతరం పర్లాకిమిడి ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేయగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సాయి తేజ పాతపట్నంలోని రవీంద్ర భారతి ప్రైవేట్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. విద్యార్థి మృతి పట్ల బంధువులు కుటుంబ సభ్యుల రోధన్లు మిన్నంటాయి.




## భక్తి శ్రద్దలతో అమ్మ వార్లకి పసుపు - కుంకుమల సమర్పన



**లక్కవరపుకోట, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** మండలంలోని రంగరాయపురం గ్రామంలో ఆదివారం భక్తి శ్రద్దలతో మహి లలు పసుపు-కుంకుమల గ్రామ దేవతలకు సమర్పించే కార్యక్రమం మేళ తాలాలతో నిర్వహించడం జరిగింది తమని తమ గ్రామాన్ని ఏళ్ల వేళలా కాపాడాలి అని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు , గ్రామ పెద్దలు కలవలపల్లి జగ్గన్న దొర గ, కాశి విశ్వేశ్వరరావు గారు, సర్పంచ్ రామలక్ష్మి , అలాగే కరెడ్ల అప్పన్న దొర యువత పాల్గొని గ్రామ ప్రజలతో కలిసి ఊర్లో ఉన్న గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు మాట్లాడుతూ, "గ్రామ దేవతలను స్మరించుకోవడం మన సంప్రదాయానికి ప్రతీక అని అలాగే. గ్రామ ఐక్యతకు ఇది ఒక మంచి సూచకం గా పేర్కొన్నారు త. పసుపు-కుంకుమ కార్యక్రమం సందర్భంగా గ్రామంలో , ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ఈ వేడుకను భక్తి మాయం చేశారు.

## మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష



**నరసన్నపేట, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట బోర్డు ఉన్నత పాఠశాలలో శ్రీకాకుళం జిల్లా సిక్కోలు గణిత ఉపాధ్యాయ వేదిక గణిత దినోత్సవము సందర్భంగా మండల స్థాయిలో 8వ తరగతి 9 ,10 తరగతిలకు ప్రతిభా పరీక్షను ఆదివారం నిర్వహించారు. ఈ పరీక్షకు మండలంలోని 8 9 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు హాజరయ్యారు. శైలజ, బి. కేశవరావు, బి. చిన్నికృష్ణ నాయుడు, నూకరాజు, ఆదినారాయణ, అనంతు, ఉపేందర్ రావు, తారకేశ్వరరావు పాల్గొన్నారు. 8వ తరగతి విద్యార్థులు 63, 9వ తరగతి విద్యార్థులు 64, 10వ తరగతి విద్యార్థులు 58 మొత్తము 185 మంది విద్యార్థులు స్థానిక బోర్డు పాఠశాలలో ప్రతిభా పరీక్షను రాశారు. వీరిలో గెలుపొందిన వారికి బహుమతులు అందిస్తారు.

## అరసవల్లిలో తెప్పోత్సవ వైభవం

### - భక్తజన సంద్రమైన ఇంద్ర పుష్కరిణి



**శ్రీకాకుళం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** సూర్యదేవుని ఏకైక క్షేత్రమైన అరసవల్లిలో శ్రీ సూర్యనారాయణ స్వామివారి తెప్పోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉషాపద్మినీ ఛాయా సమేతుడైన స్వామివారి ఉత్సవ మూర్తులను ముందుగా ఆలయ అనివెట్టి మండపంలో పూజలతో అర్చించారు. అనంతరం, అలంకరించిన హంస వాహనంపై స్వామివారిని కొలువుంచి, దివ్య ఇంద్రపుష్కరిణిలో తెప్పోత్సవ ఘట్టాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ ఆధ్యాత్మిక వైభవాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. తెప్పోత్సవం ముగిసిన వెంటనే వేద పండితులు స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరిపించారు. ఈ వేడుకల్లో స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్, ఆలయ ఈవో, ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. తెప్పోత్సవం సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. శంకరశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఆధ్యాత్మిక శోభతో ఆలయ ప్రాంగణం నిండిపోయింది. అదేవిధంగా శ్రీకూర్మం తెప్పోత్సవం వైభవంగా భక్తజన సంద్రం మధ్యన ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మొంథా తుఫాను కారణంగా బాధిత మత్స్యకారులకి కూటమి ప్రభుత్వం భరోసా

**భీమునిపట్నం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** భీమిలినియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు 4వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాసి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఆదివారం జీవీఎంసీ 4వ వార్డు చేపల ఉప్పాడ, దిబ్బడిపాలెం, చిన్నఉప్పాడ, కొత్తూరు గ్రామంలో రేషన్ డిపోలవద్ద బియ్యం50 కేజీలు, లీటర్ నూనె, కిలో కందిపప్పు, కిలో పంచదార, కిలో ఉల్లిపాయలు, కిలో బంగాళా దుంపలు, బాధిత మత్స్యకారులకి ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో వార్డు సీనియర్ నాయకులు మైలపిల్లి రాము , ఐటీడీపి అధ్యక్షులు కర్రి చిన్న, బూత్ ఇంచార్జ్ వాసుపల్లి మహేష్, కో కన్వీనర్ కూరందాసు రాము, మైలపిల్లి.రవి,మరుపిల్లి. అమర్నాథ్, జనసేన నాయకులు ఉమ్మిడి రాజు, వాసుపల్లి విజయ్, ఉమ్మిడి దాసు, బిజెపి నాయకులు బత్తిన. రమణ, దిబ్బడిపాలెం గ్రామ పెద్ద కూరందాసు. ముల్లయ్య , మరియు కూటమి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## వైఎంసిఏ ఆధ్వర్యంలో ఎర్రన్నకు ఘన నివాళి



**నరసన్నపేట, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట జూనియర్ కళాశాల మైదానంలో వై.యం.సి.ఏ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు ఆధ్వర్యంలో ఎర్రం నాయుడు వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో కలిసి ఎర్రం నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరము ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి, ఉత్తరాంధ్ర అభివృద్ధికి దివంగత ఎర్రం నాయుడు ఎంతో కృషి చేశారని, వారి సేవలు చిరస్మరణీయమని, జిల్లా ప్రజలు ఎర్రన్న సేవలు మరువలేరని, శ్రీకాకుళం జిల్లా పేరు ప్రతిష్టలను ప్రపంచ స్థాయిలో చాటి చెప్పిన ఎర్రంనాయుడుకు జిల్లా ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరని అన్నారు. ఎర్రంనాయుడు కుమారుడుగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన ప్రస్తుత కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తన సేవలతో తండ్రికి తగ్గ తనయుడుగా నిరూపించుకుంటున్నారని, రానున్న రోజుల్లో రామ్మోహన్ నాయుడు మరిన్ని సేవలు అందిస్తారని చిట్టిబాబు అన్నారు. నరసన్నపేట క్రికెట్ సబ్ సెంటర్ ను కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రారంభించి నేటికీ 12 సంవత్సరాలు అవుతుందని, ఎంతోమంది క్రీడాకారులకు శిక్షణ అందించడం, ప్రతి సంవత్సరం శివరాత్రి సందర్భంగా ఎర్రం నాయుడు ప్రీమియర్ లీగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ శ్రీనివాస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌కు బీజేపీ మహిళా నేత కౌంటర్

**రామభద్రపురం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి శవాలపై రాజకీయం చేస్తున్నారని రామభద్రపురం మండల బీజేపీ అధ్యక్షురాలు మూడడ్ల ఆదిలక్ష్మి విమర్శించారు. కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన చాలా బాధాకరమని, ఈ ప్రమాదం ఎవ్వరూ ఊహించలేనిదని ఆదిలక్ష్మి అన్నారు. ఇటువంటి బాధాకరమైన సమయంలో ప్రభుత్వ వైఫల్యం వలనే ఈ ప్రమాదం జరిగింది అని జగన్ కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదన్నారు. మృతుల కుటుంబాలకు రూ. 15లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ. 3లక్షల చొప్పున కూటమి ప్రభుత్వం ఇవ్వనుంది. అలాగే కేంద్ర ప్రభుత్వం మృతుల కుటుంబానికి రూ. 2లక్షలు, క్షతగాత్రులకు రూ. 50వేలు ప్రకటించింది. మొత్తంగా చనిపోయిన కుటుంబానికి రూ. 17లక్షలు, గాయపడిన వారికి రూ. 3.50లక్షల అందనుందని, గత మీ వైసీపీ ప్రభుత్వంలో రైలు ప్రమాదం మరియు బోటు ప్రమాదం జరిగినప్పుడు మృతుల కుటుంబానికి మీరు ఒక్కరూపాయి కూడా నష్ట పరిహారం ప్రకటించలేదని, కనీసం పరామర్శకు కూడా మీరు రాలేదని విమర్శించారు. మీ నాన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణాన్నే రాజకీయం కోసం వాడుకున్న నీకు మరణాల కోసం మాట్లాడే హక్కు లేదని, దయచేసి ఇప్పటికైనా శవరాజకీయాలు మానుకోవాలని ఆదిలక్ష్మి తెలిపారు.



## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి ఉత్సవాలు

**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** జగద్గురు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం దగ్గర 4డివిజన్ కార్పొరేటర్ మరోజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సిద్ధాంతి ఓంకారాచారి, లక్ష్మో జు అప్పలరాజు,ఎం. పరాహా చారి, వేముల సురేష్, ఎల్.శేఖర్, ఎ.సోమరాజు, ఎం.శ్రీను, ఎం. శంకరరావు,బాబు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.



# కాశీబుగ్గ ఘటన రాజకీయం చేయడం నీచ సంస్కృతి

### – ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు



**భోగాపురం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** మొదటినుంచి ఏదైనా సంఘటన జరిగితే శవ రాజకీయాలు చేయడం వైసీపీ ప్రభుత్వానికి వెన్నతో పెట్టిన విద్యగా మారిందని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పోలిపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో నియోజకవర్గ తెదేపా నాయకులు పాల్గొన్నారు. ముందుగా ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన వారికి నివాళులర్పిస్తూ మౌనం పాటించారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ కాశిబుగ్గలో జరిగిన సంఘటన వెంటనే ప్రభుత్వం తక్షణమే స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి, క్యూలైన్లను క్రమబద్ధీకరించిందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో రెస్క్యూ సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్ సహాయక చర్యలు చేపట్టారు. తక్షణమే స్పందించిన ప్రభుత్వంపై వైసీపీ విమర్శలు చెయ్యడం సరికాదని, ప్రమాదం జరిగిన ఆలయం పూర్తిగా ప్రైవేటు నిర్వహణలో నడుస్తోందని, ఈ ఆలయం ప్రభుత్వ ఆధీనంలో కానీ, దేవాదాయ ఆధీనంలో కూడా లేదన్నారు. కార్యక్రమానికి సంబంధించి నిర్వాహకులు ప్రభుత్వానికి ఎటువంటి సమాచారం కూడా ఇవ్వలేదన్నారు. అయినప్పటికీ సంఘటన జరిగిన వెంటనే రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించడం జరిగిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ నార్త్ పరిశీలకు సువ్వాడ రవిశేఖర్, మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్ రావు, మాజీ జెడ్పీటీసీ పతివాడ అప్పలనారాయణ, ఆకిరి ప్రసాద్ రావు, భోగాపురం మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, పార్లమెంట్ అధికార ప్రతినిధి గేదెల రాజారావు, మహంతి శంకర్రావు, టౌన్ అధ్యక్షులు లంక అప్పలనాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

# షిరిడి కి సాయి సేవకులు



**పూసపాటిరేగ, అక్టోబర్ 2, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మిక కేంద్రం కందివలస శిరిడి సాయి సేవకులు సాయి గురువు బొడ్డు విజయరామయ్య ఆధ్వర్యంలో షిరిడీకి పయనమయ్యారు. మహిమాన్విత కందివలస షిరిడి సాయి క్షేత్రానికి భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తున్నారు. సాయి సేవకులతో పాటు సాయి రిత్వికులు, సాధారణ భక్తులు సంఖ్య పెరగడమే కాకుండా నిత్య పూజలు, సాయి కీర్తనలతో కందివలస సాయి ఆశ్రమం విరాజిల్లుతోంది. అదేవిధంగా కందివలస సాయి క్షేత్రం నుంచి ప్రతి ఏటా విడతల వారీగా భక్తులు మహారాష్ట్రలో ఉన్న శిరిడి వెళ్లి సాయినాథుని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా 64 మంది సాయి సేవకులతో పాటు రు త్వికులు, భక్తులు సాయినాథుని సేవ చేసేందుకు షిరిడి బయలుదేరి వెళుతున్నట్లు సాయి గురువు బొడ్డు విజయరామయ్య ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# బాడంగి విద్యార్థినికి అరుదైన అవకాశం

### – మాక్ అసెంబ్లీలో బొబ్బిలి శాసనసభకు ప్రాతినిధ్యం వహించనున్న కోమలి



**బాడంగి, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** మండలంలోని బాడంగి పిఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలకు అరుదైన గౌరవం దక్కింది. భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన నియోజక వర్గ స్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని మరడాన కోమలి ప్రథమ స్థానాన్ని సాధించి తన ప్రతిభను కనబరిచి ఈ నెల 26న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో జరిగే రాష్ట్ర స్థాయి ఉత్సవాల్లో పాల్గొనేందుకు అర్హత సాధించింది. ఈ మేరకు అదే రోజున నిర్వహించే మాక్ అసెంబ్లీ సమావేశాల్లో ,విద్యాశాఖా మంత్రి లోకేష్,ఇతర మంత్రులు, ముఖ్యమంత్రితో పాటు పాల్గొనే అవకాశం దక్కడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని తల్లిదం డ్రులు,నియోజకవర్గ ప్రజలు,నాయకులు,అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. అరుదైన అవకాశం దక్కించుకున్న కోమలిని ఈమెకు శిక్షణను ఇచ్చిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గోవిందరావు శ్రీనివాసరావుని ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యన్నారాయణ అభినందించారు.

# డి గజబవలసలో సత్యసాయి శత వర్ష జన్మదిన వేడుకలు



**తెర్లాం, నవంబరు 2, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని డి. గదబ వలస గ్రామంలో భగవాన్ సత్యసాయి బాబా శత వర్ష జన్మ దిన వేడుకలు శనివారం అంగ రంగ వైభవంగా నిర్వహించారు. సత్య సాయి సహస్ర అమృత కలశ దివ్య యజ్ఞం నారాయణ లకు 100 అమృత కలశ పూజ లు నిర్వహించారు. వారం వారం అన్నసమారాధన కార్య క్రమాలు లతో పాటు వేసవిలో చల్లని మజ్జిగ మంచి నీరు ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆ గ్రామ సత్య సాయి. సేవా సభ్యులు ఇప్పటివరకు వందలాది సేవా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఘనత ఆ సత్య సాయి సేవా సభ్యులు దేనని అనడం లో ఏమాత్రం సందేహం లేదు. ఇలా ఆగ్రామ%శీ%లో సత్య సాయి బాబా పూజలు నిర్వహిస్తూ బాబా ఆశీస్సులు పొందుతూ విరాజిల్లుతున్నారు.

# మెరిట్ ఉన్నా... పేరు తొలగించారు

### – నేషనల్ బాడీ బిల్డర్ ఆవేదన



**చీపురుపల్లి, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** మెగా డీఎస్సీ పేరుతో ఈ ఏడాది సెప్టెంబర్ లో ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయ నియామక జాబితాలో క్రీడావిభాగం కోటాలో తనపేరు జాబితాలో తొలిపేరు ఉన్నప్పటికీ నియామకం ఇచ్చే సమయంలో అన్యాయం చేసారని జాతీయ బాడీ బిల్డింగ్ ఛాంపియన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ నియామక ఫలితాలలో తనకు తీరని అన్యాయం జరిగిందంటూ మండల కేంద్రంలోని వంగపల్లి పేట గ్రామానికి చెందిన రెడ్డి లక్ష్మ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీలో క్రీడాకారుల కోటాలో తాను నేషనల్ స్థాయి బాడీ బిల్డర్ గా టిజిటి ఇంగ్లీష్ సబ్జెక్టు పై ఉపాధ్యాయునిగా దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. తన దరఖాస్తు పరిశీలించి మెరిట్ జాబితాను తయారు చేసి తన పేరు జాబితాలో మొదటి లిస్టులో పెట్టారన్నారు. ఆగస్టు రెండున విజయవాడలోని తన ధ్రువపత్రాలను కూడా పరిశీలించారన్నారు. ఉపాధ్యాయునిగా ఉద్యోగం వస్తాదంటూ ఎదురుచూస్తున్న తనకు సెప్టెంబర్ నెలలో విడుదల చేసిన తుది ఫలితాలలో తన పేరు లేకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడాకారుల కోటాలో 55వ ర్యాంకులో ఉన్న తనను తప్పించి 96వ ర్యాంకులో ఉన్న ముదిరాజ్ జనార్ధన రావు అనే అంతర్ జిల్లాల బాస్కెట్ బాల్ క్రీడాకారుడికి కేటాయించడం అన్యాయమన్నారు. తనకు జరిగిన అన్యాయాన్ని అధికారులు సూచించిన వెబ్సైట్లో ఫిర్యాదులు చేసినప్పటికీ ఏ ఒక్కరు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. తనకు జరిగిన అన్యాయాన్ని విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా ఆయన వివరించారు. టీజీటీ ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఉద్యోగానికి తనను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# బిరుస జయంతి సందర్భంగా మొక్కలు ఉడుపు



**పెదబయలు, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా జరుగుతున్న భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల్లో సందర్భంగా ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలురు వన్ 1లో మొక్కల నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం పి పండన్న హెచ్ఎం ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలను నాటడం చేపట్టారు.

# శవ రాజకీయాలు వైసీపీ డీఎన్ఏ లోనే ఉన్నాయి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి




**లక్క వరపు కోట, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట నిజంగా దురదృష్టకరం అని దీనిని వైసీపీ శవ రాజకీయం చేస్తుంది అని తండ్రి మరణాన్ని రాజకీయంగా వాడుకొని పార్టీని స్థాపించిన వ్యక్తి, ఇప్పుడు శవాల మీద రాజకీయం చేస్తున్నటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని ఎస్.కోట శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమారి అన్నారు. ఆదివారం లక్కవరపుకోట మండల కేంద్రంలో గల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కూటమి పార్టీల నాయకులతో కలిసిఎమ్మెల్యే ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ “శవ రాజకీయాలు అనేవి వైసీపీ డీఎన్ఏ లోనే ఉన్నాయని.శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట నిజంగా దురదృష్టకరమని,మొంథా తుఫాన్ లో శవాలు దొరకలేదని పాపం వైసీపీ అధినేతకు దిగులు పట్టుకుందని తెలిపారు. సొంత బాబాయిని గొడ్డలి వేటుతో చంపి నారాసుర రక్త చరిత్ర అని ప్రచారం చేపించిన జగన్ మోహన్ రెడ్డిదని తెలిపారు. ప్రభుత్వం తప్పు లేకుండా జరిగే ప్రమాదాలకు కూడా వైసీపీ సైకోలు శవ రాజకీయం చేస్తున్నారు. జరిగిన వెంటనే ప్రభుత్వం తక్షణ స్పందించి క్షతగాత్రులకు ఆసుపత్రికి తరలించి క్యూలైన్లను క్రమబద్ధకరించిందిఅన్నారు.బాధిత కుటుంబాలకు ఎక్స్ గ్రేసీయా ప్రకటించాము అని అయినా వైసిపి ముఠా మరియు ఆ పార్టీ అధినేత జగన్ చేస్తున్న శవ రాజకీయాలు చూసి రాబందులు కూడా సిగ్గుపడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల ముల్లు నాయుడు,ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణ మూర్తి, డైరెక్టర్ గంటుపల్లి దేముడు నాయుడు, గ్రామ పార్టీ అధ్యక్షులు గొర్రిపోటు రాము,క్లస్టర్ ఇంచార్జ్ కాపుగంటి వాసు, మోపాడ కోటి,జనసేన నాయకులు జొన్నపల్లి సత్తిబాబు, మల్ల వెంకటరమణ, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ నా సందేశం పుస్తకావిష్కరణ

**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** డా.జి.వి.ఎస్ జైపాల్ రావు కవిత్వం స్వేచ్ఛ నా సందేశం పుస్తక ఆవిష్కరణ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం ఉదయం విజయనగరం జిల్లా అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగింది. సుప్రసిద్ధ కవి విమర్శకులు, విమల సాహితి అధ్యక్షుడు జెల్ది విద్యాధర్ పుస్తకావిష్కరణ గావించారు. స్వేచ్ఛ దేశానికి అవసరమని, అటువంటి స్వేచ్ఛా సందేశాన్ని తన ప్రతి కవితలోను వినిపించారని అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న ప్రముఖ కవి, విమర్శకులు, సినీగీతాల రచయిత బిక్కి కృష్ణ ప్రసంగిస్తూ దేశ, ప్రాంత, సామాజిక సమస్యలన్నింటి మీద తనదైన శైలిలో కవి తన కవితలలో నిశితంగా విమర్శించారని అన్నారు. ప్రసిద్ధ కవి,రచయిత గంటేడ గౌరు నాయుడు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కందుల సురేఖ సభలో ప్రసంగించారు. కవి, విమర్శకులు సుంకర గోపాలయ్య పుస్తకాన్ని ఆమూలాగ్రం సమీక్ష గావించారు. చీకటి చంద్రిక దేశభక్తి గీతంతో సభ



ప్రారంభమైంది. పాయల మురళీకృష్ణ పుస్తకానికి ఆప్త వాక్యాన్ని అందించారు. అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు జి ఎస్ చలం, కార్యదర్శి రత్నాల బాలకృష్ణ, సాహిత్య అభిమానులు, కవులు, రచయితలు హాజరయ్యారు.

## స్పీడు బ్రేకర్ల వద్ద రంగులు



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** నగరంలో వేగనియంత్రికలకు (స్పీడ్ బ్రేకర్లు) తొలిసారిగా థర్మోప్లాస్ట్ రంగులు అద్దడంతో నూతన శోభతో పాటు, భద్రతాపరంగా కొత్త మార్పులు సంతరించుకుంటున్నాయి. విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో ఇంజనీరింగ్ అధికారులు ఈ మేరకు చర్యలు చేపట్టారు. దీంతో వాహనచోధకులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. రామారాయుడు రోడ్డు, శాంతినగర్, ఎన్ సి ఎస్ థియేటర్ రోడ్డు తదితర జంక్షన్లలో వేగనియంత్రికలకు థర్మో ప్లాస్ట్ రంగులు వేస్తున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ వాహన చోదకులు భద్రత రీత్యా స్పీడ్ బ్రేకర్లు రాత్రి సమయంలో స్పష్టంగా కనిపించే విధంగా థర్మోప్లాస్ట్ రంగులను అద్దిస్తున్నామన్నారు. మొత్తం 30 స్పీడ్ బ్రేకర్లకు ఈ తరహా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రాత్రి సమయంలో స్పీడ్ బ్రేకర్లు గమనించక వాహన చోదకులు ప్రమాద బారిన పడుతున్నట్లు గుర్తించామన్నారు. దీంతో థర్మోప్లాస్ట్ రంగులు వేయడంతో స్పీడ్ బ్రేకర్లు స్పష్టంగా కనిపిస్తాయని అన్నారు.

## ముచ్చర్లవలసలో పెద్ద ఎత్తున క్లోరినేషన్, పారిశుధ్య కార్యక్రమాలు



**రామభద్రపురం, నవంబరు 2, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ముచ్చర్లవలస గ్రామంలో గ్రామీణ నీటి సరఫరా ఏఈ కే.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున క్లోరినేషన్, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో ఉన్న రక్షిత మంచినీటి పథకాన్ని శుభ్రంచేసి బ్లీచింగ్తో క్లోరినేషన్ చేపట్టారు. దీంతో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి చర్యలు తీస ఎకున్నారు. ఇటీవల గ్రామంలో అతిసార వ్యాధి సోకడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పారిశుధ్య పనులు కూడా పెద్ద ఎత్తున చేపట్టారు. అయితే ఇటీవల సోకిన అతిసారం నీటి కాల ఎష్యం వల్ల జరగలేదని, నీటి శాంపిల్స్ పంపిన అధికారుల ద్వారా తెలిసిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పూజా తదితరులు పాల్గొన్నారు.

## పొరుగు సేవల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**చీపురుపల్లి, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ శాఖల్లో పొరుగు సేవల ఉద్యోగులుగా సేవలందిస్తున్న వారి సమస్యలు పరిష్కరించి ప్రభుత్వం ఆదుకోవాలని పట్టణంలోని పొరుగు సేవల ఉద్యోగుల సంఘం చీపురుపల్లి డివిజన్ అధ్యక్షులు మీసాల లక్ష్మణ రావు, కార్యదర్శి రౌతు కనక రాజు, సభ్యులు రామకృష్ణ, కార్తీక్ లు డిమాండ్ చేశారు. ఈ నెల 8న విజయనగరం జిల్లా ఔట్ సోర్సింగ్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా జన సభను విజయవంతం చేయాలంటూ గోడ పత్రికలను ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి చాలీచాలని జీతాలతో ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బందులకు గురవుతున్నామంటూ వారు వాపోయారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం, హెచ్ఆర్ పాలసీ అమలు, వార్షిక ఇంక్రిమెంట్ ఇవ్వడం, హెల్త్ కార్డ్స్ జారిచేయడం, ప్రభుత్వ పథకాలు అమలు చేయడం వంటి ప్రధాన డిమాండ్స్ తో మహాజనసభను నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క ఔట్సోర్సింగ్ ఉద్యోగి సభకు హాజరుకావాలని వారు కోరారు.

## ట్రంప్ ఆంక్షలతో దేశానికీ నష్టం

**బొబ్బిలి, నవంబర్ 02, మేజర్‌న్యూస్:** ఇండియా పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆంక్షలు పెట్టడంతో దేశానికీ తీవ్ర నష్టం చేస్తుందని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక రాష్ట్ర నాయకులు కె. విజయగౌరి అన్నారు. స్థానిక ఇందిరాగాంధీ డిగ్రీ కళాశాలలో ఆదివారం గురజాడ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో వై.స్వామినాయుడు అధ్యక్షతన స్టడీ సర్కిల్ జరిగింది. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ ఇండియాపై ట్రంప్



సుంకాల భారం వేస్తున్నప్పటికి ప్రధానమంత్రి మోడీ నోరు మెదపకపోవడం అన్యాయమన్నారు. దేశ ఎగుమతులపై 50శాతం వరకు పన్నులు భారం వేయడం అన్యాయమన్నారు. అమెరికా నుంచి మన దేశానికీ దిగుమతి అయ్యే మాంసం, మొక్కజొన్న, పాలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులపై పన్నులు వేయకపోవడంతో దేశంలో రైతులు, పాడి రైతులకు నష్టం జరుగుతుందన్నారు. ట్రంప్ బెదిరింపులతో రష్యా నుంచి పెట్రోల్, డీజిల్ దిగుమతి చేసుకోకపోవడంతో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశం ఉందన్నారు. అమెరికా సుంకాలపై మోడీ నోరు విప్పి ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గురజాడ అధ్యయన వేదిక నాయకులు యుటిఎఫ్ జిల్లా సహధ్యక్షులు వి.ప్రసన్నకుమార్, ఎస్. ఎఫ్. ఐ నాయకులు శివ, జెవివి నాయకులు సత్యంనాయుడు, ప్రజా సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లేడు ద్రావణం తయారీపై రైతులకు అవగాహన



**బాడంగి, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** బాడంగి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్-2 వై. సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆయన ఆదివారము రైతులతో కలిసి సామూహికంగా జిల్లేడు ద్రావణం తయారీ కార్యక్రమం నిర్వహించారుజిల్లేడు ఆకులు 20 కిలోలు, తీసుకొని ముక్క ముక్కలు గా కట్ చేసి 200 లీటర్ల నీటిలో కలిపి, 10 లీటర్ల ఆవు మూత్రం, 3 రోజులు పాటు నాననివ్వాలి. తర్వాత వడగట్టి ద్రావణం సిద్ధం చేయాలి.ఈ ద్రావణాన్ని వరి పంటపై పిచికారీ చేయడం ద్వారా ఆకుపచ్చ పురుగులు, తునక పురుగులు వంటి హానికర కీటకాలు తగ్గుతాయి. మొక్కల ఎదుగుదల మెరుగుపడి, దిగుబడి పెరుగుతుంది. రసాయన పురుగుమందుల వినియోగం తగ్గి, నేల సారవంతం కాపాడుతుంది అని రైతులకు తెలిపారు ఈకార్యక్రమంలో ఆయన తో పాటు ఐ సి ఆర్ పి లు టి రామలక్ష్మి ధనలక్ష్మి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయాలి

**తెర్లాం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** స్థానిక గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి పిలుపునిచ్చారు ఆదివారం చదవడం మాకిష్టం అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా విజ్ఞానంతో పాటు మనో వికాసాన్ని పొందవచ్చునన్నారు. ముఖ్యంగా పిల్లలు ఇతిహాస పురాణ గాథలు తెలుసుకుంటే లోకజ్ఞానం పెరుగుతుందని తద్వారా పెద్దలంటే గౌరవభావం పెరుగుతుందని తమ



ఆశాభావాన్ని వ్యక్తం చేశారు .అనంతరం పిల్లలకు చిల్డ్రన్ క్లబ్ ఏర్పాటు చేసి వివిధ రకాల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు పాఠకులు విద్యార్థులు పిల్లలు పాల్గొన్నారు.

## ప్రభోదిని ఏకాదశి సందర్భంగా సమోహిక సత్యనారాయణ వ్రతములు



**లక్కవరపు కోట, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** మండలంలో కార్తీక మాస సందర్భంగా శనివారం ప్రబోధిని ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎల్ కోట గ్రామం లో వీధిలోగల రామాలయంలో వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు వైభవం గా భక్తి శ్రద్దలతో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కార్తీక మాస పవిత్రతను ప్రభోదిని ఏకాదశి విశిష్టనువివరించారు ప్రాబోదిని ఏకాదశి నాడు అ విష్ణు మూర్తి నిద్ర నుంచి లేస్తారు అని ఈ రోజున నమో వాసుదేవాయ నమః అని పారాయణం చేస్తే వైకుంఠ ప్రాప్తి లభిస్తుంది అని సత్యనారాయణ స్వామి కూడా విష్ణు రూపమే కనుక ఈ రోజున ఏ రూపం లో విష్ణు దేవుణ్ణి పూజించినా అయన కృపకి పాత్రులు అవుతాము అని భక్తులకీ తెలిపారు ఈ పూజలో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో శ్రీనివాస రామానుజన్ గణిత పాటవ పరీక్ష



**పాలకొండ, నవంబరు 2, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఆదివారం శ్రీనివాస రామానుజన్ గణిత ప్రతిభ పాటవ పరీక్షను మండల్ లెవెల్ లో నిర్వహించారు. ఇందులో మండలంలో గల గణిత ఉపాధ్యాయులు, పిల్లలు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో గణిత ఉపాధ్యాయులు జయరాం, సాహిణి రమేష్ పట్నాయక్, కాంతారావు, గౌరి శంకర్, రాములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గోవిందనాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎం

**- కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి**

**- వైకాపా కన్వీనర్ అచ్యుతరావు, కూర్మినాయుడు**



**గరుగుబిల్లి, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** గరుగుబిల్లి మండలం నాగూరు గ్రామానికి చెందిన సీని యర్ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతు గోవింద నాయుడు ఇటీవల మృతి చెందడంతో మాజీ ఉపముఖ్య మంత్రివర్యులు,కురుపాం నియోజ కవర్గం మాజీ శాసనసభ్యులు పాముల పుష్పశ్రీవాణి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈమేరకు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కేతిరెడ్డి అచ్యుతరావుకు స్వయాన బావ అయినటువంటి బొంతు గోవింద నాయుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో స్వగృహంలో కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపమును తెలియ జేశారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మృతి చెంద డం బాధాకరమన్నారు.అదే విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.మృతి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంతు గోవిందనాయు డు కుటుంబంకు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి కుటుంబ సభ్యులకు తెలియజేశారు.మాజీ ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి వెంట గ్రామ పంచా యతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీష, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కేతిరెడ్డి అచ్యుతరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి కూర్మినాయుడు,అంబటి గౌరునాయుడు, గుంట్రెడ్డి చంద్రశేఖ రరావు తదితరులు ఉన్నారు.

## 9 వ వార్డు లో తుఫాన్ బాధితులకు ఉచిత రేషన్ పంపిణీ

**- ఇంచార్జ్ బుడుమూరి గోవింద్**



**ఆరిలోవ, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ , 9 వ వార్డులో వార్డు టిడిపి ఇంచార్జి బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులతో కలసి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. అనంతరం మ్నోంథా తుఫ్ఫాన్ కారణంగా ఉపాధి కోల్పోయిన మత్యాకారులకు రేషన్ డిపోలలో ఉచిత రేషన్ బుడుమూరి గోవింద్ అందజేశారు. ఈ కార్యక్రమం లో తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జి బాదరు బాలరాజు, 9 వ వార్డు మహిళా అధ్యక్షురాలు బుడుమూరి భూలక్ష్మి, వెంకట్రావు, నల్ల ఈశ్వరరావు, నల్ల పెద్ద, సీనియర్ నాయకులు కోన పకీర్, ఈగల కొండలరావు, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకశుద్ధ ఏకాదశి సందర్భంగా తిరువీధి మహోత్సవం

**- ఏకాదశి సందర్భంగా రామాలయాల్లో ప్రత్యేక పూజలు - మరుపెంట,సాంబన్నవలస గ్రామాల్లో తిరువీధి మహోత్సవం - అక్కేన నారాయణరావు,ఏగిరెడ్డి సూర్యనారాయణ...**

**గరుగుబిల్లి, నవంబరు 2, మేజర్‌న్యూస్:** కార్తీక శుద్ధ ఏకాదశి సంద ర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని రామాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం శ్రీస్వామివారి తిరువీధి మహోత్సవ కార్యక్రమమును ఘనం గా నిర్వహించారు.కార్తీక శుద్ధ ఏకా దశి కార్యక్రమంలో భాగంగా కార్తీక దీపారాధన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా రామాలయాల ప్రాంగణంలో దీపాల ను వెలిగించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.కార్తీక దీపారాధన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొని దీపాలను వెలిగించారు. అనంతరం రామాలయం కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో మేళ తాళాలతో తిరువీధి మహోత్సవ కార్యక్రమమును ఘనంగా నిర్వహిం చారు. మరుపెంట, సాంబన్న వలస గ్రామాల్లో భజన కీర్తనలు ఆలపిస్తూ శ్రీస్వామివారి తిరువీధి వీధి మహో త్సవం కార్యక్రమంను భక్త బృందం సభ్యులు ఏగిరెడ్డి సూర్యనారాయణ, ఏగిరెడ్డి పోలినాయుడు, అక్కేన సింహాచలంనాయుడు, అక్కేన నారా యణరావు తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అదే విధం గా మండల పరిధిలోని గరుగుబిల్లి, పెద్దూరు, రావుపల్లి , కొత్తపల్లి, గొట్టి వలస, తోటపల్లి ,బురదవెంకటా పురం,తదితర గ్రామాల్లోని రామాల యాల్లో కార్తీకశుద్ధ ఏకాదశి సంద ర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి.పూజా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## ఉన్నత విలువలకు ఎర్రన్నాయుడు ప్రతిరూపం

**- కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు**

**- ఎర్రంనాయుడు చిత్రపటంకు నివాళులర్పించిన మధు**

**- నాగూరులో ఘనంగా ఎర్రన్నాయుడు వర్ధంతి వేడుకలు**



**గరుగుబిల్లి, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డగా, ఉన్నత విలువలకు కేంద్ర మాజీ మంత్రివర్యులు కింజరాపు ఎర్రన్నా యుడు ప్రతి రూపమని రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు అన్నారు.మండ ల పరిధిలోని నాగూరు గ్రామంలో కేంద్ర మాజీ మంత్రివర్యులు కింజ రాపు ఎర్రంనాయుడు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించా రు.ఈసందర్భంగా ఎర్రంనాయుడు చిత్రపటంకు కొప్పల వెలమ సంక్షే మ%శీ% మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం కొప్పల వెలమ కార్పొ రేషన్ డైరెక్టర్ మధు సూదనరావు మాట్లాడుతూ రాజకీ యాల్లోనే కాకుండా పార్లమెంటే రియన్ గా జాతీయ రాజకీయాల్లో నూ తనదైన ముద్ర వేశారన్నారు. అదేవిధంగా ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చివరి శ్వాస వరకు కృషి చేసిన వ్యక్తి ఎర్రన్నా యుడు అని వివరించారు. రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకుని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు.బడుగు బలహీన వర్గాలకు ఉత్తరాంధ్రలో వెనుకబడిన జిల్లాల్లో అనేక అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టి పేదల పెన్నిధిగా ప్రజల గుండెల్లో ఎర్రన్నాయుడు చిరస్థాయిగా నిలిచారని ఈ సందర్భంగా మధుసూదనరావు తెలిపారు. పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆభరణాల దొంగతనం...

**- 1945గ్రాముల వెండివస్తువులు . .63గ్రాముల బంగారం చోరీ**



**సీతానగరం, నవంబర్ 2, మేజర్‌న్యూస్:** మండలంలోని లచ్చయ్యపేట గ్రామంలో ఎన్ సి ఎల్ టి ఆధ్వర్యంలో ఎన్ సి ఎస్ చక్కెర కర్మాగారం ఆవరణలో వున్న శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం రాత్రి స్వామివారి బంగారు, వెండిఆభరణాలు చోరీకు గురయ్యాయి.పోలీసులు తెలియజేసిన సమాచారం మేరకు 63గ్రాములు బంగారం,1945 గ్రాముల వెండివస్తువులు( స్వామివారి వివిధ రకాల ఆభరణాలు, వెండి పళ్ళెం, శటగోపం తదితర వస్తువులు) దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. శ్రీవెంకటేశ్వర స్వామివారిఆలయంలో, శ్రీసీతారామస్వామిఆలయంలో, శ్రీగోదాదేవి, శ్రీరాజ్యలక్ష్మి ఆలయంలలో

ఈచోరీ జరిగినట్లు తెలిసింది. తలుపులు తెరిచి, తాళాలు కొట్టి, గెడలు తప్పించి చోరీకీ పాల్పడినట్లు తెలుస్తుంది. శనివారంనాడుకార్తీకపవిత్రఏకాదశి సందర్భంగా ఆయాఆలయాల్లో బంగారు, వెండివస్తువులు అలంకరణ చేసినట్లు తెలిసింది. చోరీజరిగిందన్న సమాచారాన్ని తెలుసుకున్న వెంటనే పాలకొండ డి.ఎస్పీ రాంబాబు,పార్వతీపురం గ్రామీణ సిఐ రంగనాథ్, బలిజపేట ఎస్ఐ ( సీతానగరం ఇంచార్జి) సింహాచలం, ఏఎస్ఐ లక్ష్మణరావు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. దొంగతనం జరిగినప్పటికీ ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆలయం అధికారులు ఫిర్యాదు ఇవ్వడానికి ముందుకు రాకపోవడం గమనార్హం. కర్మాగారం సెక్యూరిటీ ఉండే స్థలానికి కూతవేటుదూరములోనే ఈఆలయాలు ఉండడం, ఇక్కడ దొంగతనంజరగడం, పలు రకాలుగా సిబ్బంది చెప్పడం తదితర అంశాలపై పోలీసులు క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నారు. ఆదివారంనాడు పోలీస్ జాగిలాలు, క్లూస్ టీమ్, ఇతర టీములు విచ్చేసి దొంగతనం జరిగిన ఆలయ ప్రాంతాన్ని సందర్శించాయి. ఈకర్మాగారం మూతపడిన తర్వాత ఎన్ సి ఎల్ టి ఆధ్వర్యంలో కర్మాగారంఉండగా, కొంతమంది ఉద్యోగులు, కొంతమంది కార్మికులు, కొంతమంది సెక్యూరిటీ ఉద్యోగులు, ఆలయ అర్చకులు మాత్రమే పనిచేస్తున్నారు.గతంలో కర్మాగారంలోపల చాలా సామాగ్రి చోరీకి గురైనదని, పలుసార్లు ఫిర్యాదులు కూడా చేయడం జరిగిందని కర్మాగారం యూనియన్ నాయకులు తెలిపారు. గతంలో



కర్మాగారంలో జరిగిన దొంగతనాలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్ళడం, ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు కూడా తెలిపారు. ఏదేమైనారాష్ట్రీయ రహదారికి ప్రక్కన, విద్యుత్ వెలుగులో ఉన్న ఈకర్మాగార ఆలయంలో జరిగిన దొంగతనంపై లోతైన దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉంది. దీనిపై పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తుచేసి దేవుని ఆభరణాలు

